విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

ఆదివారం 30 మార్చి 2025 8 పేజీలు

ఏటీఎంలుగా బార్‌లు!

- 'ఎనీ టైం మద్యం' అన్నట్లుగా బార్లు, వైన్స్ నిర్వహణ
- మెయిన్ గేట్లకు తాళాలు వేసి.. పక్కదారిలో అమ్మకాలు
- రాత్రి 11 నుంచి ఉదయం 10 వరకు యథేచ్ఛగా అనధికార వ్యాపారం
- ధరలు కూడా అధికమే...
- అయినా పట్టించుకోని పోలీసులు
- భవానీపురం పరిధిలో ఎక్సైజ్ స్టేషన్ ఉన్నా తనిఖీలు సున్నా

బైపాస్ రోడ్డుని బార్‌లో ఉదయాన్నే మద్యం అమ్మకాలు

విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో బార్లు కాస్తా ఏటీఎం సెంటర్లుగా మారాయి. అదేనండి.. ఏటీఎం అంటే ఎనీ టైం మద్యం... నియోజకవర్గంలోని సగానికి పైగా బార్లలో 24 గంటలు మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు. రాత్రి 11 గంటలకు బార్‌ల మెయిన్ గేట్లు, షట్టర్లకు తాళాలు వేసినా.. ఆ తర్వాత పక్కన సందులో దర్జాగా మద్యం విక్రయిస్తున్నారు. రాత్రి 11 నుంచి ఉదయం 10 గంటల వరకు విక్రయించే మద్యంపై అధిక ధరలు కూడా వసూలు చేస్తున్నారు. అయినా పోలీసులు, ఎక్సైజ్ అధికారులు కన్నెత్తి చూడటం లేదు.

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో మద్యం ఏరులైపారుతోంది. బార్‌ల నిర్వాహకులు నిబంధనలకు బేఖాతరు చేస్తూ 24 గంటలు మద్యం విక్రయాలు సాగిస్తున్నారు. ముఖ్యంగా అర్ధరాత్రి 12 నుంచి ఉదయం 10 గంటల మధ్య అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పశ్చిమ నియోజకవర్గం పరిధిలో 24 బార్ అండ్ రెస్టారెంట్లు, ఆరు వైన్ షాపులు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10 నుంచి రాత్రి 11 గంటల వరకు బార్ అండ్ రెస్టారెంట్లు తెరిచి ఉంచాలి. అయితే, ఇక్కడ మాత్రం బార్ల నిర్వాహకులు అధికారికంగా ఉదయం 10 గంటలకు షట్టర్లు తెరిచి... రాత్రి 11గంటలకు మూసివేస్తున్నారు. మిగిలిని సమయంలో బార్ అండ్ రెస్టారెంట్‌కు ఉండే చిన్న సందులో -మిగతా 2 లో ...

ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా

ప్రచారాందోళన

సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి

విశాలాంధ్ర-వినుకొండ : దేశంలోనూ మన రాష్ట్రంలోనూ బీజేపీ అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు గడిచినా ఈ దేశానికి మన రాష్ట్రానికి వరగబెట్టిందేమీ లేదని దేశం యావత్తు అప్పుల ఊబిలో కూరుకొని పోయిందని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. సీపీఐ జాతీయ సమితి పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక మతోన్మాద విధానాలపై విస్తృత ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ శనివారం వినుకొండలో ప్రచారం నిర్వహించారు. కేంద్రంలోని పెద్దలు 2014 ఎన్నికలలో బిజెపి అధికారంలోకి వస్తే ఆంధ్ర రాష్ట్రానికి -మిగతా 2 లో ...

1న లౌకిక రాజ్యాంగ పరిరక్షణ సభ

ముస్లింలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం : సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: భారత లౌకిక రాజ్యాంగ విలువలు, సెక్యులరిజాన్ని కాపాడాలని సీపీఐ జాతీయ సమితి దేశవాప్త ప్రచారంలో భాగంగా ఏప్రిల్ 1వ తేదీన సాయంత్రం 5గంటలకు జగ్గయ్యపేట పట్టణంలో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ సభను నిర్వహిస్తున్నట్లు సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ప్రకటించారు. శనివారం జగ్గయపేట్టలోని సీపీఐ కార్యాలయం పిల్లలమరి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పరిరక్షణ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొని రాజ్యాంగ పరిరక్షణ, లౌకికవాదం సెక్యులరిజం మొదలగు అంశాలపై ప్రసంగిస్తారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్స్ బోర్డ్ చట్టసవరణ బిల్లును వామపక్షలు తీవ్రంగా వ్యతిరేకస్తున్నాయని, ముస్లింల ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం పార్లమెంట్‌లో నోరుమెదపక పోవడం బీజేపీ అనుకూల వైఖరిని తేటతెల్లం చేస్తుందని అన్నారు. ముస్లిం మైనార్టీ వర్గాలను కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో మైనార్టీలపై దాడులు పరిపాటిగా మారాయని -మిగతా 2 లో ...

మతోన్మాద బీజేపీ నుండి

దేశాన్ని కాపాడుకోవాలి

సీహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: దేశాన్ని పాలిస్తున్న కరుడుగట్టిన బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ కర్కశ కోరల్లో చిక్కుకున్న మన దేశాన్ని కాపాడుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీహెచ్ కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ నెల 23 నుంచి ఏప్రిల్ 14 వరకు -మిగతా 2 లో ...

నల్లపాడు అభివృద్ధికి చర్యలు

కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరధిలోని 93 ఎకరాల నల్లపాడు చెరువుని పూడికతీయించి, సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకుంటామని కేంద్ర కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ప్రత్తిపాడు శాసనసభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, ఇరిగేషన్, రెవెన్యూ, జీఎంసీ అధికారులతో కలిసి -మిగతా 2 లో ...

పి4కి పల్నాడు జిల్లా నుండి 500 మంది

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్య పథకమైన పి4 కార్యక్రమానికి జిల్లా నుండి 500 మంది లబ్ధిదారు లను ఉగాది రోజున అమరావతి పంపనున్నట్లు జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు తెలిపారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్ల పైన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌లోని పది సూత్రాల్లో మొదటి సూత్రమైన శూన్య పేదరికం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్షిప్ పీ4కి -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

ఏటీఎంలుగా బార్‌లు!

అమ్మకాలు కొనసాగిస్తున్నారు. నియోజకవర్గంలోని సగానికి పైగా బార్లలో రాత్రింబవళ్లు మద్యం అమ్మకాలు యథేచ్ఛగా సాగిస్తున్నారు.

పోలీస్ స్టేషన్ ఎదుటే అమ్మకాలు...

వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు బార్లు, ఒక వైన్ షాపు ఉన్నాయి. ఈ స్టేషన్‌కు ఎదురుగానే ఉన్న ఒక బార్‌లో అనధికారికంగా మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. తెల్లవారుజామునే మందుబాబులు ఇక్కడ గుంపులు గుంపులుగా ఉంటారు. అక్కడికి కూతవేటు దూరంలో పోలీస్ స్టేషన్ ఉన్నా పోలీసులు మాత్రం పట్టించుకోవడం లేదు. కొన్నిసార్లు మద్యం తాగి వచ్చేవారిని డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుతో తనిఖీలు చేసి పట్టుకుంటున్నారు. కానీ, అనధికార మద్యం విక్రయాలను మాత్రం పట్టించుకోవడం లేదు.

ఎక్సైజ్, పోలీస్ స్టేషన్‌లు సమీపంలోనే ఉన్నా...

భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 9 బార్ అండ్ రెస్టారెంట్లు, ఒక వైన్ షాపు ఉన్నాయి. దాదాపు అన్ని బార్లలో అర్ధరాత్రి నుంచి ఉదయం పది గంటల వరకు అనధికారికంగా మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఈ ప్రాంతంలో పోలీస్ స్టేషన్‌తోపాటు, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కూడా ఉన్నాయి. అయినా అటు ఎక్సైజ్ పోలీసులు గానీ, ఇటు భవానీపురం పోలీసులు గానీ ఏనాడూ పట్టించుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డులోని ఒక బార్, సితార జంక్షన్ వద్ద మరొక బార్, బైపాస్ రోడ్డులోని పోలీస్ స్టేషన్‌కు సమీపంలోనే ఉన్న ఇంకొక బార్‌లో నిర్భయంగా ఉదయం ఐదు గంటలకే మద్యం విక్రయిస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 11 బార్లు, నాలుగు వైన్ షాపులు ఉన్నాయి. వీటిలో వైఎస్సార్ కాలనీ ప్రాంతంలో ఉన్న బార్‌లో ఉదయం నుంచే అమ్మకాలు కొనసాగుతున్నాయి.

ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రచారాందోళన

పది సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తానని, అమరావతిని ఢిల్లీని తలదన్నే రాజధానిని చేస్తానని, వెనుకబడ్డ జిల్లాలకు ఆర్థిక వెసులుబాటు కల్పిస్తానని, కడప స్టీల్ ఫ్యాక్టరీ నిర్మిస్తానని, ఆరుకాలం శ్రమించి పంటలు పండించే రైతన్నకు మూడు నల్ల చట్టాలు రద్దుచేసి రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరను చట్టబద్ధత చేస్తానని వ్రాత పూర్వకంగా హామీ ఇచ్చి నమ్మించి మోసం చేసిందని తను అధికారంలోకి వస్తే 100 రోజుల్లో అధిక ధరలు తగ్గిస్తానని దేశంలో సామాన్యుడు వాడుకునే నిత్యవసర సరుకుల ధరలు పెట్రోలు డీజీలు గ్యాస్ మోయలేని అధిక ధరల భారాలు మోపి ప్రజల నడ్డి విరిచారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, నాయకులు రాయబారం వందనం, పిన్ని బోయిన వెంకటేశ్వర్లు, ఎ. పవన్ కుమార్, షేక్ చిన సుభాని, తిరుమల శెట్టి,కె. మల్లికార్జున, షేక్ మస్తాన్, సోడాల సాంబయ్య, లక్ష్మీదేవి, జల్లి వెంకటేశ్వర్లు, పొట్లూరి వెంకటేశ్వర్లు, మరీయ బాబు, మరియమ్మ వెంకటయ్య రాములు తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

పి4కి పల్నాడు జిల్లా నుండి 500 మంది

ఉగాది నుంచి శ్రీకారం చుట్ట నున్నట్లు తెలిపారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాల నుండి 14 బస్సులను ఏర్పాటు చేసి లబ్ధిదారులను అమ రావతికి పంపనున్నట్లు తెలిపారు. పేదరికంలో ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళలు, విద్యార్థులు, రైతులు, వేతన జీవులను, 500మందిని పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడిని అభివృద్ధి చేస్తాం

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడిని రాష్ట్ర సాంస్కృతిక వారసత్వ సంపద ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కృష్ణాజిల్లా లోని కూచిపూడి గ్రామంలో శనివారం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠంలో జిల్లా, మండల స్థాయి వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కూచిపూడి సమగ్ర అభివృద్ధికి ప్రతిపాదనలు అందించాలని సీఎం చంద్రబాబునాయుడు చేసిన ఆదేశాలతో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కూచిపూడి గొప్ప ప్రాచీన కళని, ఆ కళ కృష్ణా జిల్లాలో ఉండటం గర్వ కారణమని ఆ కళ అంతరించిపోకుండా భవిష్యత్ తరాలకు వారసత్వ సంపదగా అం దించేందుకు కాపాడుకోవడానికి సమిష్టిగా కృషి జరుపుదామన్నారు. కూచిపూడి అభి వృద్ధికి ఆడిటోరియం మ్యూజియంలో నిర్మించి ప్రపంచం ఆకర్షించే విధంగా ఏర్పాటు చేయడానికి నడుంబిగిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ గీతాంజలి శర్మ, డిఆర్ఓ చంద్రశేఖర రావు, పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు వైవి ప్రసన్న, సహాయ సంచాలకులు లజ్వంత నాయుడు, జిల్లా పంచాయతీ అధికారిని డాక్టర్ జె అరుణ, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, జిల్లాపర్యాటకధికారి జి రామ్ లక్ష్మణ్, కూచిపూడి గ్రామ సర్పంచ్ కొండవీటి విజయ్ వెంకటరమణ విజయలక్ష్మి, కళా పీఠం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చెంత రవి బాలకృష్ణ, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత కళా రత్న డాక్టర్ వేదాంతం రాదే శ్యాం, తహశీల్దార్ మస్తాన్ పాల్గొన్నారు.

1న లౌకిక రాజ్యాంగ పరిరక్షణ సభ

పాస్టర్ పగడాల ప్రవీణ్ మరణం చర్చనీయాంశంగా ఉన్నదని దీనిపై ప్రభుత్వం నిశపక్షపాతంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితేయాలని డిమాండ్ చేశారు. భిన్నత్వంలో ఏకత్వంగా కలిసి ఉండే భారతదేశంలో కులమతాల చిచ్చులు ఎక్కువైపోయాయని ఏ ప్రాంతమైన ఏ కులమైనా ఏ మతమైనా సరే భారతదేశంలో అందరూ సమానమనే తత్వాన్ని పెంపొందించుకునే విధంగా అడుగులు వేయాలని కోరారు. పరిరక్షణ సభకు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చుండూరు సుబ్బారావు, సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి వర్గ సభ్యులు బుట్టి రాయప్ప, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ యల్లమందరావు, సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, రైతు సంఘం నాయకులు పొన్నం నరసింహారావు, వల్లంకొండ బ్రహ్మం, పద్మాల వెంకటేశ్వరరావు, జక్కులూరి వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి మాశెట్టి రమేష్, భోగ్యం నాగులు, మెటికల శ్రీనివాస్, కరిసే మధు, వత్సవాయి కార్యదర్శి షేక్ జానీ పాల్గొన్నారు.

రైతులకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ డిమాండ్

అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు పరామర్శ..

విశాలాంధ్ర-వత్సవాయి: జగ్గయ్యపేటలోని తిరుమల కోల్డ్ స్టోరేజీలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరి హారాన్ని అందించాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ డిమాండ్ చేశారు. వత్సవాయి మండలంలోని భీమవరంలో శనివారం సీపీఐ, రైతు సంఘ నాయకుల ఆధ్వర్యంలో పంట నష్టపోయిన రైతులను పరామర్శించి, ఆయన మాట్లా డుతూ కోల్డ్ స్టోరేజ్ యాజమన్యం నిబంధనలు పాటించకకుండా నిర్లక్ష్యంగా

మతోన్మాద బీజేపీ నుండి దేశాన్ని కాపాడుకోవాలి

ప్రచార ఉద్యమాన్ని చేపట్టాలని సీపీఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపు మేరకు సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కొత్తూరు తాడేపల్లిలో భారీ ప్రదర్శన చేపట్టి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశాన్ని పట్టిపీడిస్తూన్న మతోన్మాద రాజకీయ శక్తులు ఎన్డీఏ ముసుగులో మోదీ, అమిత్‌షాలు గత 11 సంవత్సరాలుగా పాలన సాగిస్తున్నారని అన్నారు. కుల, మత, భాష ప్రాంతీయ జాతి విద్వేషాలను రెచ్చగొడుతూ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగ వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని సమాధి చేస్తూ దేశ ప్రతిష్ఠ మనుగడను సర్వ నాశనం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. అభ్యుదయవాదులను హతమారుస్తూ, మతోన్మాద వ్యతిరేకులపై అక్రమ కేసులు, అరెస్టులు చేస్తూ నియంత పాలన సాగిస్తున్నారని, ఈ అనివార్య పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండల కార్యదర్శి ఉప్పె నరశింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు భూక్యా దేశ్య, స్థానిక నాయకులు తుపాకు రాయప్ప, లావూరి తీర్పి, ఇస్లావతు లక్ష్మి, రమణ, గోపి, కుమారి, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

నల్లపాడు అభివృద్ధికి చర్యలు

నల్లపాడు చెరువును శనివారం తనిఖీ చేశారు. మ్యాప్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ 27వ డివిజన్‌లోని నల్లపాడు చెరువులో 93 ఎకరాలను 30-40 ఏళ్లుగా పూడికలు తీయకపోవడం వల్లచెరువు పూడుకుపోయిందన్నారు. డివిజన్ కార్పొరేటర్, ప్రజలు తమకు చెరువు అభివృద్ధి చేయాలని పలుమార్లు తమ దృష్టికి తెచ్చారన్నారు. డ్రైనేజ్ సమస్యలు, భూములు ఆక్రమించిన వెంచర్ల సమస్యలు కూడా ఉన్నాయన్నారు. పూడికలను ప్రభుత్వం తరుపున కాంట్రాక్ట్ ఇచ్చి, తీయించడం ద్వారా రూ.10-12 కోట్లు నిధులు సమకూరే అవకాశం ఉందని, సదరు నిధుల ద్వారా వాకింగ్ ట్రాక్, ప్లేగ్రౌండ్, చెరువులో నీటి నిల్వ పెంచడం చేస్తామన్నారు. త్వరలో చెరువును అభివృద్ధి చేసి, స్థానిక సమస్యలు తీర్చి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తామని పేర్కొన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గుంటూరు నగరపాలక సంస్థలోని విలీన గ్రామాల్లో అభివృద్ధి పనులు విస్తృతంగా చేపట్టామన్నారు. ఇప్పటివరకు రోడ్లు, డ్రైన్లు, త్రాగునీటి సరఫరా వంటి మౌలిక వసతులపై దృష్టి సారించామని, ఇక నుంచి ఆయా ప్రాంతాల్లోని చెరువుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. చెరువుల అభివృద్ధిలో భాగంగా వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్, పిల్లల ఆట వస్తువులు ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణం వచ్చేలా కృషి చేస్తామన్నారు. నల్లపాడు చెరువులో సుమారు 4.5 ఎకరాలు దళితులు సాగు చేసుకుంటు న్నారని, ముందుగా సర్వే చేపట్టిన తర్వాత వారి జీవనోపాధికి భంగం కల్గకుం డా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ నల్లపాడు చెరువును సమగ్రంగా సర్వే చేయిస్తామన్నారు. చెరువు అభివృద్ధి ద్వారా నల్లపాడు పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరగుతాయని, కేంద్ర మంత్రి సూచనల మేరకు అభివృద్ధి పనుల్లో సహకారం అందిస్తామని తెలిపారు. పర్యటనలో కార్పొరేటర్లు చల్లా రాజ్యలక్ష్మీ, బి.స్మితపద్మజ, జీఎంసీ సిటి ప్లానర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వ్యహరించడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. భవిష్యత్తులో మిర్చికి గిట్టుబాటు ధర కల్పిస్తామని వ్యవసాయశాఖ మంత్రి ఇచ్చిన ప్రకటన రైతులు తీవ్ర నిరాశకు కలిగించిందని అన్నారు.

ఆరుకాలం కష్టపడి, తినితినక పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం ఎదురుచూస్తున్న రైతుకి కంట కన్నీరే మిగిలిందని అన్నారు. సంవత్సరకాలంలో పంటపై రైతు గంపెడు ఆశలు పెట్టుకున్న రైతుకు బుగ్గి మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో రైతులకు న్యాయం చేయకపోతే రైతుల పక్షంగా సీపీఐ పోరాటం చేస్తోందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చుండూరు సుబ్బారావు, సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి వర్గ సభ్యులు బుట్టి రాయప్ప, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ యల్లమందరావు, సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, రైతు సంఘం నాయకులు పొన్నం నరసింహారావు, వల్లంకొండ బ్రహ్మం పద్మాల వెంకటేశ్వరరావు, జక్కులూరి వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి మాశెట్టి రమేష్, భోగ్యం నాగులు, మెటికల శ్రీనివాస్, కరిసే మధు, వత్సవాయి కార్యదర్శి షేక్ జానీ, భీమవరం గ్రామ రైతులు రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగులు హుస్సేన్, కో ఆప్షన్ సభ్యులు హుస్సేన్, మల్లయ్య, బ్రహ్మారెడ్డి తదితర రైతులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ప్రయోజనాలు : ఏడీఏ

విశాలాంధ్ర-చల్లపల్లి : సహజసిద్ధమైన ప్రకృతి వ్యవసాయంతో ఎన్నో ప్రయోజనాలున్నాయని వ్యవసాయశాఖ ఏడీఏ ఎస్.శ్యామల అన్నారు. వ్యవసాయ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం (ఏఈసీఎన్ఎఫ్) సంయుక్త ఆధ్వర్యంలో శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రకృతి వ్యవసాయం, ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక, విత్తన గుళికలు తయారీపై అవగాహన, సమ్వయ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏడీఏ మాట్లాడుతూ, విచ్చలవిడిగా రసాయనిక ఎరువుల వాడకం వల్ల నేలను, పండే పంటను విషమయం చేసుకుంటున్నామని తెలిపారు. ఇంట్లో పెరట్లో గానీ, పంటపొలాల్లో గానీ ప్రతి ఒక్కరూ సహజసిద్ధంగా ఆహారాన్ని పండించుకోవటంపై శ్రద్ధ చూపాలన్నారు. తక్కువ రోజుల్లో పండే పంటల క న్నా, ఎక్కువ రోజుల్లో పండే పంటల వల్ల ఆరోగ్యానికి మంచి జరుగుతుందని తెలిపారు. చల్లపల్లి ఏవో జజి.సాయిసింధు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏపీఎం శ్రీనివాసరావు, సచివాలయ వీఏఓలు, ప్రకృతి వ్యవసాయం మండల ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు, గ్రామ క్లస్టర్ కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

చల్లపల్లి మిల్క్ కూలింగ్ పరిధిలో రూ.1.10 కోట్ల బోనస్లు

విశాలాంధ్ర-చల్లపల్లి : కృష్ణామిల్క్ యూనియన్కి చెందిన చల్లపల్లి బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్ పరిధిలోని 50 పాల సంఘాలకు చెందిన 5వేల మంది రైతులకు రూ.1.30కోట్లు బోనస్లు విడుదలైనట్లు ఆయా సంఘాల అధ్యక్షులు శనివారం తెలిపారు. చల్లపల్లి బీఎంసీ కార్యాలయంలో శనివారం సంఘ అధ్యక్షులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వరద నీటిలో మునిగి సంస్థకు కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లినప్పటికీ రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని బోనస్లు విడుదల చేసినందుకు కృష్ణామిల్క్ యూనియన్ సంకు, ఛైర్మన్ చలసాని ఆంజనేయులుకు, పాలకవర్గానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. 2024-25 సంవత్సరం చివరి నాలుగు నెలల కాలానికి జిల్లాలోని రైతులకు రూ.18కోట్లు బోనస్లు విడుదల చేశారు. సమావేశంలో చల్లపల్లి బీఎంసీ పరిధిలోని చల్లపల్లి, యార్లగడ్డ, వక్కలగడ్డ, లక్ష్మీపురం, చింతలమడ, మేకావారిపాలెం, నూకల వారిపాలెం పాలసంఘాల అధ్యక్షులు బెల్లంకొండ లక్ష్మి, బొబ్బా వెంకటేశ్వరరావు, మల్లుపెద్ది నాగభూషణరావు, పిల్లి లక్ష్మణరావు, బోనం కృష్ణారావు, మేకా వెంకట నరసింహారావు, చలమలశెట్టి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు సమాయత్తమైన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మండలంలో అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యల పరిష్కారానికి సమ్మెకు సమాయత్తమవుతున్నట్లు ఉపాధ్యాయసంఘ నాయకులు మండలపరిషత్తు అధికారులకు అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మండలంలో విద్యాశాఖ పనితీరుపై ఎన్ని విమర్శలు వచ్చినా, అధికారులు గాడిన పెట్టడంలో విఫలమైనట్లు వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయవర్గాలకు చెందిన బిల్లులు, జీతాల బిల్లుల పనులు చూడాల్సిన ఎమ్మీవో-1 అరకొరగా కూడా అందుబాటులో ఉండటం లేదని, ఈ వ్యవహారాలన్నింటినీ మరో ఉపాధ్యాయునికి అప్పగించటంతో తీవ్ర జాప్యం నెలకొంటోందన్నారు. మరోవైపు ఆయన చేయాల్సిన ఉపాధ్యాయ విధులు, బదిలీల వ్యవహారాన్ని సంబంధం లేని ఎమ్మీవో-2 నిర్వహించటంతో పలు వివాదాలు రేగి, కక్ష సాధింపులు, వేధింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఏప్రిల్ 1 నుంచి సమ్మెకు సిద్ధమవుతున్నట్లు ఎంపీడీవో చిన్నరాట్నాలుకు అర్జీ అందజేశారు. అర్జీ దాఖలు చేసినవారిలో ఉపాధ్యాయసంఘాల నాయకులు బిసిహెచ్. సూర్యనారాయణ, చంటిబాబు, మురళీకృష్ణ, రంగా, లక్ష్మయ్య, రాజశేఖర్, రాంబాబు తదితరులు ఉన్నారు.

రైళ్ళల్లో చోరీలు చేస్తున్న ముగ్గురి అరెస్ట్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైల్లో ప్రయాణిస్తు తోటి ప్రయాణికులకు మత్తు పద్దార్థాలు ఇచ్చి చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్తులు అయిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని 5 గ్రాములు ఉన్న రెండు బంగారు ఉంగరాలు, 21 డ్రగ్స్‌కు ఉపయోగించే మత్తు బిల్లలు స్వాధీనం చేసుకున్నట్లు గవర్నమెంట్ రైల్వే పోలీసు(జిఆర్పి) సిఐ జె.వెంకట రమణ తెలిపారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ జార్ఖండ్ రాష్ట్రంలోని జమ్తారా జిల్లాకు చెందిన సుశీల్ మండల్(32),అశోక్ మండల్ (46),దుర్గజ్ మండల్(39) అనే మాజీ నేరస్తులు రైలులో జనరల్ కోచ్‌లలో ప్రయాణిస్తు తోటి ప్రయాణికులకు మంచినీళ్ళు,తినే ఆహార పదార్ధాలు అందిస్తు ఉంటారు.అయితే అప్పటికే వారు వాటిల్లో మత్తుపదార్ధాలు కలిపి ఉండటంతో వాటిని తిన్న వారు మత్తులోకి జారుకోగానే విలువైన వస్తువులు చోరీ చేసి పారిపోతు ఉంటారన్నారు. శనివారం ఉదయం తమ సిబ్బంది, ఆర్పీఎఫ్ సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తుండగా ఈస్టు బుకింగ్ వద్ద ఈ ముగ్గురు అనుమానస్పందగా సంచరిస్తూ తమను చూసి పారిపోతుండగా పట్టుకున్నారు. వారి వద్ద నుండి 5 గ్రాములు ఉన్న రెండు బంగారు ఉంగరాలు, 21 డ్రగ్స్‌కు ఉపయోగించే మత్తు బిల్లలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆర్పీఎఫ్ సిఐ ఫతే అలీ బేగ్, ఆర్పీఎఫ్ ఎస్ఐ మకటలాల్ నాయక్ పూర్తి సహకారం అందించారన్నారు. జి.ఆర్.పి టీం సభ్యులు డి.రత్నాకర్, జి.రాజేష్ కుమార్, పి.మల్లికార్జునరావు, వి.శ్రీనివాసరావు, అభినందించారు. నిందుతులను కోర్టులో హాజరు పరచనున్నామని తెలిపారు.

కళారత్న అవార్డుకు ఎంపికైన చింతా రవి బాలకృష్ణ



విశాలాంధ్ర, కూచిపూడి : ఉస్తాద్. బిస్మిల్లా యువ పురస్కార్ అవార్డు గ్రహీత, శ్రీ సిద్దేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠం ఉప ప్రధానాచార్యులు డాక్టర్ చింతారవి బాలకృష్ణ కూచిపూడి నాట్యంలో కళా రత్న అవార్డుకు ఎంపికైనారు. దీనితోపాటు ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యులు డాక్టర్ పసుమర్తి వెంకటేశ్వర శర్మ(హైదరాబాద్), భాగవతుల వి. ఎన్.సౌమ్య, (ఎన్టీఆర్) నెమలిగంటి సువర్ణలత (హైదరాబాద్)లను అవార్డు వరించింది ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంస్కృతిక శాఖ ప్రకటించింది

రైతుల హామీలు నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర-తిరువూరు:- కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం వ్యవసాయాన్ని దెబ్బతీసే విధంగా మూడు నల్ల చట్టాలను దొడ్డిదారిని తీసుకొచ్చి అమలు చేయటానికి ప్రయత్నం చేస్తే భారత రైతాంగ మొత్తం ఒక్కతాటిపై కొచ్చి ఢిల్లీ సరిహద్దుల్లో దుర్మార్గమైన ఈ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 383 రోజులు సాగించిన ఆందోళనకు తలొగ్గి సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంటు సాక్షిగా భారతదేశ రైతాంగానికి మూడు నల్ల చట్టాల వెంటనే రద్దు చేస్తున్నట్లు రైతాంగానికి క్షమాపణ చెప్పి చట్టాలు ఉపసం హరించుకున్న హామీని నిలబెట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కమిటీ గౌరవాధ్యక్షులు తూము కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు నృసింహాద్రి వనమాలి అధ్యక్షతన తిరువూరు నియోజకవర్గ రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ గతంలో రద్దుచేసిన నల్ల చట్టాలను తిరిగి వాటి ప్రతిరూపంగానే కేంద్ర ప్రభుత్వం 2024లో 1 నేషనల్ పాలసీ ఫ్రమ్ వర్క్ ఆఫ్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ , 2. నేషనల్ కో-ఆపరేటివ్ పాలసీ, 3. డిజిటల్ అగ్రికల్చరల్ మిషన్ల పేర్లతో ఈ మూడు చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని పాత నల్ల చట్టాల ప్రతిరూపమే ఈ పథకాలని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గతంలో తీసుకు వచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు బదులుగా మరింత ప్రమాదకర చట్టాలు తెచ్చేందుకు కుట్ర చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలు నిరసిస్తూ ఏప్రిల్ 3వ తేదీన ఉదయం 10 గంటలకు విజయవాడ గాంధీనగర్‌లోని హనుమంత రాయ గ్రంథాలయంలో రైతు సదస్సు జరుగుతుందని అన్నారు. ఈ సదస్సులో ముఖ్య వక్తులుగా అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షులు రాజన్న క్షీరసాగర్, మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు జి.ఈశ్వరయ్య, కే.వి.వి.ప్ర సాద్ తదితరులు పాల్గొంటారని మేధావులు రైతులు రైతు సంఘం నాయకులు ఈ నిరసన సదస్సులో పాల్గొని జయప్ర దం చేయాలని తూము కృష్ణయ్య కోరారు. ఈ సమావేశంలో కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఉన్నం సాంబశివరావు. సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌కే నాగులు మీరా, రైతు సంఘం నాయకులు వేగి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా నాయకులు మర్సకట్ల త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పేదరికం లేని సమాజం సృష్టించడమే టీడీపీ లక్ష్యం : వైవీబీ

విశాలాంధ్ర-ఉయ్యూరు : టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం మండలంలో ఘనం గా నిర్వహించారు. స్థానికంగా నిర్వహించిన వేడుకల్లో తెదేపా ఉపాధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ పాల్గొని పార్టీ జెండాను ఎగురవేశారు, అనంతరం మండలంలోని ఆకునూరు గ్రామంలో పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఎన్టీఆర్ విగ్రహానికి శంకుస్థాపన చేశారు అనంతరం పార్టీ సీనియర్ నాయకులైన గారపాటి గణపతి రావు కాకని చందరావు లను సన్మానించారు. ఈ సందర్భం గా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవం,సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే ఆశయాలతో తెలుగుదేశం పుట్టిందని అన్నారు.

మంటాడలో ఆస్తి వివాదంతో హత్యాయత్నం

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఆస్థి వివాదంతో బంధువుల మధ్య మాటా మాటా పెరిగటంతో పలుగు, రాళ్ళతో కొట్లాటలో ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన మంటాడలో ఆలస్యంగా వెలుగులోకొచ్చింది. శనివారం ఎస్ఐ శ్రీను వివరాల ప్రకారం మంటాడ కు చెందిన వాకా ఓంకార్, తండ్రి గంగాధర్ ఇరువురు కలిసి ఆస్తి విషయంపై ఓంకార్ కి మేనమామ గరికిపాటి వెంకటేశ్వర రావు అమ్మమ్మ గరికిపాటి రమాదేవి గరికిపాటి జయసుధ లతో మాటా మాటా పెరిగి ఓంకార్ గడ్డ పలుగు సిమెంట్ రాయి తో ముగ్గురు పై కొట్లాటకు దిగి హత్యా యత్నం చేయటంతో తీవ్రం గాయాలపాలైన ముగ్గురని మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. గరికపాటి వెంకటేశ్వర రావు ఫిర్యాదు చేయడం తో కేసు నమోదు చేసి ఓంకార్‌ని తండ్రి గంగాధర్‌ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

ఇఫ్తార్ విందులో మంత్రి రవీంద్ర

విశాలాంధ్ర మచిలీపట్నం టౌన్ : మచిలీపట్నం లోని జడ్పీ కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి మరియు జిల్లా మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఏ పీ ఎస్ ఆర్టీసీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మరియు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అల్లాహ్ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. కఠినమైన ఉపవాస దీక్షల ద్వారా క్రమ శిక్షణ ఏర్పడుతుందన్నారు. సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు సోదరభావం పెంపుతో పాటు మతసామరస్యానికి ప్రతీక అని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు.

జూనియర్ సివిల్ జడ్జి కోర్టు- వినుకొండ

ఓ.యస్ నెం.196/2023

బిట్వీన్

దారపనేని చిరంజీవి - వాది

ఎదిరి

తడికమల్ల లక్ష్మీ మరియు సలుగురు - ప్రతివాదిటు:

2వ ప్రతివాది: తడికమల్ల సురేఖ, భర్త శ్రీనివాసరావు (లేటు),

3వ ప్రతివాది: తడికమల్ల హన్సిక, తండ్రి శ్రీనివాసరావు (లేటు),

4వ ప్రతివాది: తడికమల్ల బాహుల్యా, తండ్రి శ్రీనివాసరావు (లేటు),

పై అందరి చిరునామా : కేరాఫ్: వి.జె.వి.ఎస్. ప్రకాష్, ఫ్లాట్ నెం.యస్.ఎఫ్ 02, 3వ ఫ్లోర్, పార్ట్-సి, బ్లాక్-2, జె.ఎ.యం.ఎ.సి. ఫ్లాట్స్, ఎ.పి.ఐ.ఐ.సి. కాలనీ రోడ్డు, గురునానక్ కాలనీ, విజయవాడ, ఎన్.టి.ఆర్.జిల్లా.

పై నెంబరు దావాలోని ప్రతివాదులకు శ్రీయుత కోర్టువారి ద్వారా మరియు రిజిష్టర్ పోస్టుద్వారా ఎన్ని పర్యాయములు సమన్లు జారీ చేసినను మీరు నమన్లు తీనుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము తెలియజేయునది ఏమనగా మీరు **ది.11-04-2025న ఉదయం 10-30 ని॥లకు** స్వయంగానూ లేక మీ న్యాయవాది ద్వారానూ పై కోర్టునకు హాజరు కావలెనని, లేనియెడల దావాను శ్రీకోర్టు వారు మీ పరోక్షముగా తీర్పు చెప్పగలరని ఇందుమూలముగా మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా:- 11-04-2025

చాగంటి వీరాంజనేయ చౌదరి,
సయ్యద్ మహమ్మద్ ఖాశిం,
వాది తరపు న్యాయవాదులు, వినుకొండ.
సెల్ : 9848021892, 9030214799.

డాక్టర్ ప్రశాంతి జాయ్‌కు అంతర్జాతీయ గుర్తింపు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : జేబీ క్యాన్సర్ ఇమ్యూనిటీ ఫౌండేషన్ ద్వారా ఆరోగ్య పరిరక్షణ, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనపై ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైన్ దీ ట్రైనర్ ప్రోగ్రామ్‌లో డా.ప్రశాంతి జాయ్ ప్రథమ స్థానంలో అంతర్జాతీయ గుర్తింపు గుర్తింపు పొందారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైన్ దీ ట్రైనర్ ప్రోగ్రామ్‌లో డా.ప్రశాంతి జాయ్ అసాధారణ ప్రతిభ కనపర్చారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి వేలాది మంది పాల్గొన్న ఈ ప్రోగ్రామ్‌లో 40 రోజుల పాటు అనేక పరీక్షలు, ప్రాక్టికల్ సెషన్లలో అత్యుత్తమ నైపుణ్యం ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ విజయంతో సర్టిఫైడ్ ట్రైనర్‌గా అధికారిక గుర్తింపు పొందారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వారికి అంతర్జాతీయ స్థాయిలో ఎదగడానికి మార్గం ఉందని నేడు ఆమె నిరూపించారు. సేవలో అంకితభావం- ఆరోగ్య సంరక్షణతో పాటు యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన డా.ప్రశాంతి జాయ్ స్థాపించిన జేబీ క్యాన్సర్ ఇమ్యూనిటీ ఫౌండేషన్ ఆరోగ్య పరిరక్షణతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను అందించే ఓ వెలుగురేఖగా మారిందని పలువురు అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ గుర్తింపులో డా.ప్రశాంతి జాయ్ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డా.గంపా నాగేశ్వరరావు, ప్రముఖ సినీ నటులు, మోటివేషనల్ స్పీకర్ కెవి.ప్రదీప్, ఇంపాక్ట్ నేషనల్ సెక్రటరీ కె.రామచంద్రుడు, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కె.మాధవి, టీటీటీడబ్ల్యూఎస్ 200 బ్యాచ్ ఇన్‌చార్జ్, రీజినల్ ప్రెసిడెంట్ ఎల్.రమేష్ చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలు మండలం కొత్తపట్నం గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన డా.ప్రశాంతి జాయ్ అంతర్జాతీయ గుర్తింపును పొందిన తొలి మహిళగా నిలవటం గర్వకారణమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆమె విజయం నిరుద్యోగ యువతకు, ఆరోగ్య అవగాహన కోసం శ్రమిస్తున్న వారికి, మరెన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న మహిళలకు గొప్ప ప్రేరణగా ఉంటుందని పలువురు అభిప్రాయ పడ్డారు.

కౌలు రైతులకు రక్షణ చట్టం చేయాలి

విశాలాంధ్ర-తిరువూరు:- కౌలు రైతుల రక్షణ, సంక్షేమ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్ ఆధ్వర్యంలో శనివారం తిరువూరు, గంపలగూడెం మండలాలు పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా లక్ష్మీపురం గ్రామ రైతు భరోసా కేంద్రంలో ఆర్బికె అసిస్టెంట్ కొత్తపల్లి శాంతి కుమార్‌కి చిట్యాల గ్రామంలోని రైతు భరోసా కేంద్రం అసిస్టెంట్ కోటేశ్వర్‌కి చింతలపాడు గ్రామ రైతుభరోసా కేంద్రంలో జి. అరుణ్‌కుమార్‌కు గంపలగూడెం గ్రామ ఆర్బికె అసిస్టెంట్‌కి వినగడప గ్రామ రైతు భరోసా కేంద్రంలో అసిస్టెంట్‌కి వినతి పత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మేకల డేవిడ్ మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గంలో కౌలు రైతుల రక్షణ సంక్షేమానికి సమగ్రమైన నూతన కౌలుచట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వ్యవసాయం అంటే రైతుల కంటే కౌలు రైతులే అధికంగా వ్యవసాయం సాగు చేస్తున్నారని వాణిజ్య పంటలు, ఆహార పంటలు, అపరాలు, మరియు కూరగాయలతో పంటలు

పండిస్తున్నది కౌలు రైతులేనని కానీ వారికి గుర్తింపు కార్డులు కావాలన్నా భూ యజమానులు ఎవరు సంతకం పెట్టడానికి ముందుకు రావడం లేదు ఈ కారణంగా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు పొందలేకపోతున్నారని ఆయన తెలిపారు. రైతులు,కౌలు రైతుల ఎడల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉండి వారిని ఆదుకోవాలంటే సోలార్ సిస్టం ద్వారా పంట పొలాలకి సబ్సిడీపై ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎన్కే నాగులు మీరా మాట్లాడుతూ కౌలు రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పంటలు సాగు చేసే పండిస్తే అమ్ముకునే సమయానికి ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో దళారులను ఆశ్రయించి, తక్కువ ధరకు అమ్ముకునే పరిస్థితి రైతులకు వచ్చిందని ప్రతి పంటని ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుకూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డు లేక పోయినా పంచనామా రిపోర్ట్ ఆధారంగా బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, ఫార్మర్ రిజిస్ట్రీలో కౌలు రైతుల పేర్లు నమోదు చేసి వారికి విశిష్ట గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నృసింహాద్రి వనమాలి, ఉన్నం సాంబ శివరావు, సీపీఐ జిల్లా నాయకులు మర్సకట్ల త్యాగరాజు, బి.రమాదేవి, టి.రవితేజ, మామిడి మంగమ్మ, మామిడి రవి, ఎం.సురేష్, పరిచే శ్రీనివాసరావు కౌలు రైతులు పాల్గొన్నారు.

చేనేతల అభ్యున్నతికి కృషి : ఎమ్మెల్యే మండలి

విశాలాంధ్ర-అవనిగడ్డ: కూటమి ప్రభుత్వం చేనేత కార్మికుల అభ్యున్నతికి కృషి చేస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో చేనేత కార్మికులకు ముద్రా రుణాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్ సాయిప్రసాద్, ఇండియన్ బ్యాంకు పులిగడ్డ బీఎం వంశీకృష్ణ, బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు అందె జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ కార్యాచరణ పై అవగాహన

విశాలాంధ్ర-కూచిపూడి: ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం ఖరీఫ్ 2025 కార్యచరణ ప్రణాళికపై మొవ్వ వెలుగు కార్యాలయంలో మండల స్థాయిఅవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం జిల్లా శిక్షకులు జి.గంగరాజు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలు.గ్రామాల్లో మహిళలు పెరటి తోట పెంపకం, విత్తన గుళికలు మరియు ప్రకృతి వ్యవసాయ తయారీ విధానాలపై తెలిపారు. ఈ కార్యక్రమంలో మొవ్వ ఏ.డీ.ఏ. ఎస్.శ్యామల, సీ.సీ.లు,ప్రకృతి వ్యవసాయం మండల ఇన్చార్జిలువి.అచ్చిమాంబాదేవి ,వి విజయ భాస్కర్ రెడ్డి,కె వంశీ కృష్ణ(సిడిఐ)మరియు ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది, వీఏఏలు, వీవోఏలు, రైతులు పాల్గొన్నారు.

టీడీపీ జెండా ఆవిష్కరించిన డాక్టర్ హసీమ్ బేగ్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, ఆంధ్రప్రదేశ్ గనులు, భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ చైర్మన కొనకళ్ళ నారాయణరావు ఆదేశాల మేరకు 15వ డివిజన్ ఇంచార్జ్ రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు డాక్టర్ హసీమ్ బేగ్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఉద్ధృతంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇంగ్లీష్ పాలెం చర్మ శిల్ప చెప్పుల షాపు, ముత్యాలమ్మ తల్లి ఆలయం వెనుక తెలుగుదేశం పార్టీ దిమ్మ వద్ద రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు డాక్టర్ హసీమ్ బేగ్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ అడప రత్నాకర్, మచిలీపట్నం తెలుగు యువత అధ్యక్షులు మొహమ్మద్ సలీం, 15 డివిజన్ పెద్దలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పంచాయతీ పనులకు కార్మికుల నియామకం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట పంచాయతీలో వివిధ పనుల నిమిత్తం కార్మికుల నియామకాన్ని టెండరు విధానంలో శుక్రవారం నిర్వహించారు. ఈ ప్రక్రియలో పారిశుద్ధ్య పనులకు సంబంధించి తడికమళ్ల జమలయ్య, తాగునీటి సరఫరా పనుల బాధ్యతను నెక్కళపు శ్రీనివాసరావు, విద్యుత్ దీపాల నిర్వహణ పనులను కుక్కడపు నారాయణ దక్కించుకున్నారు. వీరికి గ్రామ సర్పంచి సాధుపాటి నాగమల్లేశ్వరి, పంచాయతీ కార్యనిర్వహణాధికారి హరికృష్ణ కుమార్‌లు నియామకపత్రాలను అందజేశారు.

అభివృద్ధే ధ్యేయంగా సీసీ రోడ్ల నిర్మాణం : ఎమ్మెల్యే సౌమ్య

విశాలాంధ్ర-నందిగామ: అభివృద్ధి దయంగా సిసి రోడ్ల నిర్మాణం జరుగుతుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు మండల పరిధిలోని అంబర్పేట గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీ రోడ్ల ద్వారా గ్రామాల అభివృద్ధి జరుగుతుందని అంతర్గత రోడ్ల డెవలప్మెంట్ జరిగి ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై అసత్య ప్రచారం వద్దు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై కొంతమంది అసత్య ఆరోపణలు చేస్తూ క్రైస్తవ సమాజంలో లేనిపోని అనుమానాలు సృషించటం మంచిపద్ధతి కాదని పూర్తి సమాచారం ఎవరి దగ్గరైన ఉంటే విచారణకు సహరించాలని కోరుతున్నామని నేషనల్ క్రిస్టియన్ బోర్డ్ జాతీయ అధ్యక్షుడు జాన్ మాస్క్ తెలిపారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై ఎటువంటి ఆధారాలు లేకుండా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం సరైనది కాదని క్రైస్తవులు ఇటువంటి చర్యలకు పాల్పడవద్దు అని పిలుపు నిచ్చారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బి నవీన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా క్రైస్తవ నాయకులకు రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పగడాల మృతిపై శాంతియుతంగా న్యాయపోరాటం చేస్తామన్నారు.అనుమానస్పదంగా మృతి చెందిన దైవజనులు పగడాల ప్రవీణ్ యొక్క అంశంపై దేశవ్యాప్తంగా చర్చనీయం అయిందని అన్నారు.ఈ సంఘటన జరిగిన తర్వాత మృతి చెందిన ఘటనస్థలికి నేషనల్ క్రిస్టియన్ బోర్డు సంస్థ ద్వారా తమ వెళ్లి ఆ ప్రాంతాన్ని కూడా స్వయంగా పరిశీలించినట్లు పేర్కొన్నారు. ప్రవీణ్ కుటుంబ సభ్యులకి న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమృత రావు, విజయవాడ అధ్యక్షుడు బి. సుందర్ పాల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అన్ని జిల్లాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా రైతులకు బోనస్ పంపిణీ

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: సహకార స్ఫూర్తితో పేద రైతులకు అధికాదాయం లభిస్తుందని పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం జిల్లా డైరెక్టర్ నెక్కళపు వాణిశ్రీ అన్నారు. సంఘం ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మూడవ విడత బోనస్ నగదును ఆమె విస్సన్నపేట సంఘంలోని మహిళలకు అందజేశారు. ప్రపంచంలోనే అత్యధిక పాల ధర చెల్లిస్తున్న సహకారసంఘం సేవలను మరింత సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. జిల్లావ్యాప్తంగా నాలుగు నెలలకు సంబంధించిన రూ. 18కోట్లను రైతులకు అందజేస్తున్నట్లు ఆమె వివరించి, జిల్లా చైర్మన్ చలసాని ఆంజనేయులుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

వివాదస్పద భూములు పరిశీలించిన జేసి

విశాలాంధ్ర-కూచిపూడి: కూచిపూడి(బార్లపూడి రోడ్డు) గ్రామంలో వివాదంగా మారిన సర్వే నెంబర్154/4,5, లలో పంట భూములను (ధర్మ గాడి పొలం) కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ స్థానిక అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. తమ భూములకు సంబంధించిన పత్రాలతోసర్వేయర్ కు, మండల తాసిల్దార్ కు, కృష్ణా జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేసి తమ భూములను ఈనాంభూములనుంచి తొలగించాలని కోరుతూ పలు విజ్ఞప్తులు చేశారు. దీనిపై జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఆ భూములను పరిశీలించి స్థానిక అధికారుల నుంచి సమగ్ర సమాచారం సేకరించారు. అలాగే రైతులు కూనపులిసుబ్రహ్మణ్యం మరొక రైతు తల్లిజోశ్యుల లక్ష్మి సుజాత లతో ఈ భూముల గురించి పూర్తి సమాచారాన్ని సేకరించి వీటికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్లపై ఆరా తీశారు. అదేవిధంగా జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ సర్వే నెంబర్ల భూముల వివరాలను సేకరించాల్సిందిగామండల సర్వేయర్ కిషోర్ బాబునుఆదేశించారు. త్వరలో దీనిపై ఉన్నతాధికారులతో కలిసి సమావేశం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సిహెచ్. రఘురాం, మండల సర్వేయర్ ఏ కిషోర్ బాబు వీఆర్వో ఎం ఖాసిం, సచివాలయఅప్పటిసర్వేయర్ బి రామ శివప్రసాద్(పెదసనగల్లు) తదితరులు పాల్గొన్నారు.

కొలికపూడితో తాడోపేడో తెల్చుకుంటాం...

టీడీపీ కేంద్ర కార్యాలయానికి ర్యాలీగా రమేష్‌రెడ్డి

విశాలాంధ్ర ఎ కొండూరు : మంది మార్బలంతో ర్యాలీగా టిడిపి కేంద్ర కార్యాలయానికి తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తో తాడోపేడో తేల్చుకుంటానని కొలికపూడి తనను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని లేనియెడల 48 గంటల్లో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి అల్టిమేట్ జారీ చేశారని అందువల్ల ఆయనతో తాడోపేడో తేల్చుకుంటానని తిరువూరు నియోజకవర్గ మాజీ ఏఎంసి చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మండలానికి చెందిన వందలాదిమంది టీడీపీ మహిళా

కార్యకర్తలు అలానే కార్యకర్తలతో కలిసి భారీ కార్ల ర్యాలీతో మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయానికి వెళ్లారు. రేపూడి తండా నుండి కార్లు తో భారీ ర్యాలీగా టిడిపి కార్యకర్తలు నాయకులు మంగళగిరి వెళుతుండటంతో మండలానికి చెందిన ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు ఇదే విషయం రెండు రోజులుగా మీడియాతో పాటు సోషల్ మీడియాలో కూడా హల్చల్ చేస్తుండటంతో మండలంలోని కాక నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో గ్రామాల్లో ఇదే విషయంపై తెలుగు తమ్ముళ్ల ఏం జరుగుతుందోనని పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందోనని ఎదురుచూస్తు న్నారు ఇది ఎలా ఉండగా రమేష్ రెడ్డి ఎమ్మెల్యేను పత్రికా ముఖంగా చేసిన ఆరోపణలను నిజమా అబద్ధమా అని తెలుగు తమ్ముళ్లే తర్జనభర్జనలు పడుతున్నారు.

డాక్టర్ బాల బ్రహ్మచారికి పురస్కారం

విశాలాంధ్ర- గుంటూరు సిటీ: పద్మభూషణ్ గుఱ్ఱం జాషువ స్మారక కళా పరిశత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఉగాది పురస్కారాల కార్యక్రమంలో డాక్టర్ ఎస్ బాల బ్రహ్మచారిని ఫిజియోథెరపీ, ఆయుర్వేద వైద్య జాతీయ పురస్కారంతో సత్కరించారు. గుఱ్ఱం జాషువా స్మారక కళా పరిశత్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పెద్దింటి యోహాను మాట్లాడుతూ అనేక మంది పేదలకు మొండి దీర్ఘకాలిక వ్యాధులకు ఫిజియోథెరపీ, ఆయుర్వేద వైద్య విధానంతో నయం చేశారని తెలియజేసారు. ఈ జాతీయ పురస్కారాల వేదుకలలో పలువురికి గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశారు. డాక్టర్ రంగిశెట్టి రమేష్, డాక్టర్ అల్లడి శ్రీనివాస రావు, ఆర్టీసీ ప్రేమ కుమార్, డాక్టర్ వెంకటరత్నం, డాక్టర్ కటకం రవీంద్రా చారి తదితరులు పాల్గొన్నారు.

పందుల దాడిలో మొక్కజొన్న పంట ధ్వంసం

విశాలాంధ్ర-పెదకాకాని : మండల కేంద్రమైన పెదకాకాలోని కొంత మంది రైతులు మొక్కజొన్న పంట పండిస్తున్నారు. పంట చేతికి వచ్చే సమయంలో 15 నుంచి 20 పందులు గుంపుగా మొక్కజొన్న పంటపై దాడి చేసి పంటను ధ్వంసం చేసి తమను ఇబ్బందులు గురిచేస్తున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. లక్షలు పెట్టుబడి పెట్టి పంటను పండిస్తే ఈ విధంగా పాడు చేయటం వలన తాము ఆర్థికంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై పంచాయతీ అధికారులు స్పందించలేదని, మండల స్థాయిలోని అధికారులు స్పందించి ఇబ్బందులకు గురవుతున్న తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

ఉరేసుకుని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-తాడేపల్లి : సీతానగరం రైల్వే యార్డ్‌లో ఉరేసుకుని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రైల్వే ట్రాక్ పక్కన ఉన్న పాడుబడిన క్వార్టర్స్‌లో ఈ ఘటన జరిగింది. ఆర్పీఎఫ్ పోలీసుల సమాచారంతో తాడేపల్లి ఎస్సై జె.శ్రీనివాసరావు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఘటన జరిగి సుమారు వారం రోజులు కావచ్చని భావిస్తున్నారు. గుర్తుపట్టడానికి వీలు లేకుండా మృతదేహం కుళ్ళిపోయింది. సీతానగరం వీఆర్వో ప్రభాకర్ ఫిర్యాదుతో ఎస్సై జె.శ్రీనివాసరావు కేసు నమోదు చేసుకున్నారు. మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది సాయంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎయిమ్స్‌కి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

నేడు మురికిపూడికి పురస్కారం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : 'మేడ్' రాష్ట్ర అధ్యక్షుడు మురికిపూడి దేవపాల్ ఉగాది కళారత్న పురస్కారం-2025 సంవత్సరానికి ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా విజయవాడలో ఆదివారం జరగనున్న ఉగాది పురస్కారాలలో భాగంగా మురికిపూడి దేవపాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా కళారత్న పురస్కారం అందుకోనున్నారు. 'మేడ్' వ్యవస్థాపకులు శృగారపాటి శ్యామ్ సుందర్, ప్రధాన కార్యదర్శి పొన్నూరు శామ్యూల్ జోబ్‌లు శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సేవా రంగంలో విశేష కృషి చేసిన మురికిపూడి దేవపాల్‌కు రాష్ట్ర ప్రభుత్వ ఈ పురస్కారాన్ని అందజేస్తున్నట్లు వారు తెలిపారు. కరోనా సమయంలోనూ.. విజయవాడలో ఇటీవల వరద బాధితులకు చేసిన సేవలకు.. ఉద్యోగుల సమస్యల్లో అందించిన సేవా కార్యక్రమాలను గుర్తించి ప్రభుత్వం ఈ పురస్కారాన్ని అందజేస్తున్నందుకు చాలా గర్వంగా ఉందని అన్నారు.

పేదల అభ్యున్నతి కోసమే టీడీపీ: డేగల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పేదల అభ్యున్నతికి స్థాపించిన పార్టీ టీడీపీ అని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఐడీసీ)ఛైర్మన్ డేగల ప్రభాకర్ పేర్కొన్నారు. విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రామారావు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ఒక ప్రభంజనాన్ని సృష్టించారన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో 20 కార్లు, 100 బైక్‌లతో నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ర్యాలీగా టీడీపీ కేంద్ర కార్యాలయానికి తరలి వెళ్లారు. గుంటూరు నాజ్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకతీతంగా పార్టీని స్థాపించి ఏర్పాటు చేసిన తొమ్మిది నెలల కాలంలోనే కాంగ్రెస్‌ను మట్టి కరిపించిన ప్రాంతీయ పార్టీ టీడీపీ అని కొని యాడారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శి యర్రగొపు నాగేశ్వరరావు, నగర పార్టీ ప్రధాన కార్యదర్శి సోపాటి రత్నం, లింగం గుంట్ల ఆదాం, బీరం వెంకటేశ్వరరావు, బీరం శ్రీనివాసరావు, బొక్కిసం శివరామ్, రాగం సదాశివరావు, నర్రా సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన అప్పిరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : శ్రీ విశ్వావసు నామ సంవత్సరాది సందర్భంగా రెండు రాష్ట్రాల్లోని తెలుగు ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి శాసనమండలి సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని.. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని..పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని..మన సంస్కృతీ సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఇంట్లో ఉగాది పండుగను కులమతాలకు అతీతంగా సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు.

'సుమేధ'లో ముందుస్తు ఉగాది, రంజాన్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక ఎన్జీఓస్ కాలనీ సుమేధ హైస్కూల్‌లో శనివారం ముందుస్తుగా ఉగాది, రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా రంజాన్, ఉగాది పండుగల గురించి స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ రంజాన్ ముస్లింలకు అత్యంత పవిత్రమైన నెల, ఈ నెలలోనే ఖురాన్ ఆవిర్భవించిందని నమ్ముతారని అన్నారు. అలాగే ఉగాది అంటే అందరికి గుర్తుకు వచ్చేది తెలుగు వారి పండుగ. తెలుగు సంవత్సరం ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది. క్రోధి నామ సంవత్సరానికి ముగింపు పలికి 'విశ్వావసు' నామ సంవత్సరానికి స్వాగతం పలకనున్నామని ఆయన వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు జాస్తికి 'ఉగాది పురస్కారం'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పల్నాడు జిల్లా అమరావతి మండల పరిధిలోని పెద మద్దూరు గ్రామానికి చెందిన డాక్టర్ జాస్తి వీరాంజనేయులుకు ఉగాది పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం ఉదయం 9 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. గతంలో ఉగాది పురస్కారం, రాష్ట్ర శ్రమశక్తి అవార్డులను ముఖ్యమంత్రి నుంచి అందుకున్నారు. ఉగాది పర్వదినం నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే ప్రతిష్టాత్మకమైన కళారత్న పురస్కారం లభించటంపై పలువురు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

ఎస్సీ కమిషన్ ఛైర్మన్ పదవి మాదిగలకు కేటాయించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ పదవి మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరు నాగరాజు మాదిగ డిమాండ్ చేశారు. శనివారం మంగళగిరి పట్టణంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో చిలువూరు నాగరాజు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ పదవిని మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విభజిత ఆంధ్రప్రదేశ్‌లో కేవలం ఎస్సీ కమిషన్‌ను మాలలకే కేటాయించారని, ఇప్పటికైనా మాదిగ సామాజిక వర్గానికి ఎస్సీ కమిషన్ ఛైర్మన్ పదవి ఇవ్వాలని నాగరాజు మాదిగ డిమాండ్ చేశారు. ఎస్సీ కమిషన్ ఛైర్మన్ పదవి చేపట్టడానికి మాదిగలు అర్హులు కాదా అని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బలమైన ఉద్యమాలు నడిపిన చరిత్ర ఎమ్మార్పీఎస్‌కు ఉందని, దానిని ప్రభుత్వాలు గుర్తించి ఎస్సీ కమిషన్ ఛైర్మన్ పదవి మాదిగలకు కేటాయించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

విద్యుత్ బిల్లులు చెల్లించాలి

విశాలాంధ్ర - దాచేపల్లి : విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలని ఏడీఈ వీరేశ్వరరావు, ఏఏఓ సందీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి నెల ఆర్థిక సంవత్సరం ముగింపు కావడం, ఉగాది, రంజాన్ పండగలు కావడంతో తమ బిల్లులను కార్యాలయంలో చెల్లించాలని కోరారు.

విజ్ఞాన్స్‌లో ఘనంగా వర్క్‌షాప్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని టీబీఐ, టీ-హబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో కోటక్ బిజ్‌ల్యాబ్స్ జీటీఎం (గో-టు-మార్కెట్) అండ్ ఫండింగ్ వర్క్‌షాప్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్సో వ్యూ ఫౌండర్ అరుణ్ చిన్నస్వామి మాట్లాడుతూ స్కేలబుల్ టెక్ ఉత్పత్తులు రూపొందించాలంటే సరైన ప్లానింగ్, మంచి ఆర్కిటెక్చర్, క్లౌడ్ సొల్యూషన్స్, డేటాబేస్ ఆప్టిమైజేషన్ కీలకమన్నారు. స్టార్టప్ స్థాయిలో సరైన పద్ధతులు అనుసరిస్తే భవిష్యత్తులో టెక్నాలజీ ప్రొడక్ట్‌లను సులభంగా స్కేల్ చేయొచ్చని పేర్కొన్నారు. మీ వ్యాపారం పెరుగుతున్నప్పుడు, టెక్ ఉత్పత్తులు కూడా ఆ పెరుగుదలకు తగ్గట్టుగా స్కేల్ కావాలన్నారు. స్కేలబుల్ టెక్నాలజీ ఉత్పత్తులు అంటే.. ఎక్కువ మంది యూజర్లకు, ఎక్కువ డేటాకు, ఎక్కువ ట్రాఫిక్‌కు ఎటువంటి అవాంతరాలు లేకుండా సరిగ్గా పనిచేసే విధంగా డిజైన్ చేసిన సిస్టమ్స్ అని పేర్కొన్నారు. గ్రోత్ స్ట్రాటజిస్ట్, అస్సెల్ ఫోర్జ్ ఫౌండర్ సందీప్ సిన్హా మాట్లాడుతూ ఒక ఉత్పత్తిని లేదా సేవను విపణిలోకి తీసుకెళ్లే విధానాన్ని గో-టు-మార్కెట్(జీటీఎం) వ్యూహం అని అంటారని తెలిపారు. ఇది వ్యాపార విజయం కోసం చాలా ముఖ్యమైనదని చెప్పారు. డీన్లు, అధిపతులు, విద్యార్థులు, స్టార్టప్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర-తాడేపల్లి : పవిత్ర రంజాన్ మాసం లో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం అలాగే కులమతాలకు అతీతంగా టీడీపీ సీనియర్ నాయకులు షేక్ కాలేషా ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు ముస్లిం సోదరిసోదరీమణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం శాంతి సౌభ్రాతృత్వం అన్నారు. మనషులంతా సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, దండమూడి శైలేజా రాణి, కొమ్మారెడ్డి కిరణ్, సీపీఐ నాయకులు కంచర్ల కాశయ్య, కె.నగేష్ బాబు, ఎస్పీ లీగల్ 6వ బెటాలియన్ కమాండెంట్ ఆశీర్వాదం, అడిషనల్ కమాండెంట్ నాగుల్ మీరా, దస్తగిరి, జనసేన పార్టీ మంగళగిరి యువజన నాయకులు చిట్టెం అవినాష్, గుండా మధు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

విశాలాంధ్ర-కాకుమాను : మండల పరిధిలోని వల్లూరు గ్రామ రైతు సేవా కేంద్రంలో శనివారం స్థానిక మండల వ్యవసాయ శాఖ అధికారిణి కె.కిరణ్మై సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వానికి సంబంధించిన ఏ విషయాన్నైనా సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకునే వెసులుబాటు ఉందని అన్నారు. ఈ సమావేశంలో చట్టంపై ప్రజలకు ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు హేమంత్, వినోద్ కుమార్, గ్రామప్రజలు పాల్గొన్నారు.

నేడు పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ

హాజరుకానున్న కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 500 మంది పేద విద్యార్థులకు కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్-గుంటూరు ఆధ్వర్యంలో రూ.30 లక్షలు ఉపకార వేతనాలుగా గుంటూరు రింగ్‌రోడ్డులోని శుభం కన్వెన్షన్‌లో ఈ నెల 30వ తేదిన ఉదయం 10 గంటలకు పంపిణీ చేయనున్నట్లు తులసి సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్ చంద్ర ఒక ప్రకటనలో తెలియజేశారు. ముఖ్యఅతిథిగా కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, విశిష్ట అతిథులుగా గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్, కృష్ణ దేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్ ట్రస్టీ తులసి రామచంద్ర ప్రభు హాజరుకానున్నట్లు వెల్లడించారు.

పేదల కోసం పుట్టిన పార్టీ టీడీపీ

విశాలాంధ్ర-మంగళగిరి : తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలలో భాగంగా మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం వరకు రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి, మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీగా తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం వేడుకలకు వెళ్లారు. ఈ సందర్భంగా జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ ప్రజల కోసమే ప్రభుత్వం అనేలా టీడీపీ పరిపాలన ఉందని ఆయన అన్నారు. కిలో రెండు రూపాయలకే బియ్యం, బలహీన వర్గాలకు రాజ్యాధికారం వంటి వినూత్న పథ కాలతో పార్టీ ప్రజల మనసును గెలిచిందని తెలిపారు. పేదల బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసమే చంద్రబాబు ఉగాది నాడు పి4 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని చెప్పారు.

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును అడ్డుకుంటాం

విశాలాంధ్ర - దాచేపల్లి : వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును అడ్డుకుంటామని దాచేపల్లిలోని మర్కస్ మసీదు అభివృద్ధి కమిటీ సభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి మసీదులో ప్రత్యేక నమాజు అనంతరం అందరూ నల్ల రిబ్బన్లు ధరించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మత పెద్దలు మాట్లాడుతూ పార్లమెంట్ లో సవరణ బిల్లును కేంద్రం ఆమోదిస్తే సహించేదిలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన దేశంలో అన్ని మతాల వారు అన్నదమ్ములుగా కలిసి, మెలిసి ఉంటుంటే, మతాల పేరుతో రాజకీయ లబ్ది కోసం ముస్లిం సోదరులకు వ్యతిరేకంగా ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం తెస్తున్నట్లు ఆరోపించారు. ఇప్పటికైనా ఈ బిల్లును వెనక్కు తీసుకోకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షేక్ గోల్డ్ జానీ బాషా, మహబూబ్ సుభానీ, బుగ్గల జానీ, ముఫ్తీ యూసుఫ్, అల్లి గారి జానీ, జాకీర్ పాల్గొన్నారు.

టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర -అమరావతి: ప్రముఖ ప్రఖ్యాతిగాంచిన నట విరాట్ నందమూరి తారక రామారావు చేతుల మీదుగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ నాటికి 43 సంవత్సరాలు గడిసి ప్రజల హృదయాలలో స్థిర త్వాన్ని పదులపరచుకున్న తెలుగు జాతి గర్వపడేలా వాడ వాడ విస్తరిస్తున్న తెలుగుదేశం పార్టీ అభివృద్ధికై ప్రతి కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు కె వసంతరావు, వి ధర్మారావు, చిరుమామిళ్ల సౌరి, బి వెంకటేశ్వర్లు, మల్లాది విష్ణు తదితరులు పిలుపునిచ్చారు అనంతరం ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా

విశాలాంధ్ర - దాచేపల్లి : పవిత్ర రంజాన్ వేడుకల్లో భాగంగా కృష్ణానదీ తీరానున్న పొందుగల సర్పంచి షేక్ జరీనా ఇమాంవలీ స్థానిక నిరుపేద ముస్లిం కుటుంబాలకు శనివారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి రూ 2 వేలతో కూడిన నిత్యావసర సరకుల కిట్లను 60 మంది పేద కుటుంబాలకు అందజేశారు. పలు మసీదులకు టోపీలు, తజ్బీలను ఇచ్చారు. అదేవిధంగా నారాయణపురంలోని ఫాతిమా మాతా విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు అన్నదానం చేశారు.

నవోదయకు గీతమ్స్ విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర-వినుకొండ : ఇటీవల విడుదలైన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో పట్టణానికి చెందిన గీతమ్స్ బ్లూమ్స్ విద్యార్థిని బి.వర్షిక నవోదయకు ఎంపికైనట్లు గీతమ్స్ యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి, ప్రిన్సిపల్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థిని వర్షికకు అభినందనలు తెలియజేశారు.

గుర్తు తెలియని మృతదేహం

విశాలాంధ్ర- అమరావతి: మండల కేంద్రమైన అమరావతిలోనే బస్టాండ్ సమీపంలో గల వాటర్ పాయింటు వెనుక భాగంలో శనివారం గుర్తుతెలియని మృతదేహాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. అమరావతి సీఐ అచ్చయ్య ఆదేశాల మేరకు అమరావతి ఎస్ఐ రాజశేఖర్ మస్తాన్ వలి పోలీసులతో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించారు. గత రెండు రోజుల నుండి ఈ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు తెలిపారు. సమాచారం తెలిసినవారు సీఐ అచ్చయ్య 9440796217 , ఎస్సై రాజశేఖర్ నెంబర్ 8555 960221 నెంబర్లకు ఫోన్ చేసి తెలియజేయవలసిందిగా సీఐ కోరారు.

రాజకీయాలకు కొత్త భాష్యం చెప్పిన టీడీపీ: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న ఎన్టీఆర్ బాటలో దేశంలోనే రాజకీయాలకు కొత్త భాష్యం చెప్పిన పార్టీ తెలుగుదేశం అని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. సంక్షేమానికి నాంది పలికారని, సామాజిక న్యాయానికి అర్థం చెప్పారన్నారు. తెలుగు వారికి ఆస్తిత్వ చిహ్నంగా మన ఖ్యాతిని దశదిశలా చాటిన ఏకైక పార్టీ తెలుగు దేశమేనని స్పష్టం చేశారు. వినుకొండలో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో వేడుకలకు జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ ఎల్లప్పుడు అండగా నిలుస్తూ పేదలకు కూడు, గూడు, గుడ్డ, సంక్షేమ పథకాల రూపంలో పార్టీ రికార్డు సృష్టించిందన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు తెచ్చిన అనేకపథకాలు అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. సవాళ్ళు, సంక్షోభాలకు ఎదురు నిలిచిన పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేదవర్గాలకు కొండంత అండగా ఉందన్నారు. తెలుగు దేశం ప్రభుత్వంలో మహిళలకు ఆస్తిహక్కు వచ్చిందని, మహిళలు, వెనుకబడిన వర్గాలు, దళితులకు చేయూతనిచ్చి ఉన్నత స్థానాలకు తీసుకువెళ్లామన్నారు. ఈ సందర్భంగానే వినుకొండ ప్రాంత ప్రజల అభివృద్ధే ఆశయం, పల్నాడు సమగ్ర వికాసమే ధ్యేయంగా పని చేస్తానని మాట ఇస్తున్నాన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలను కాపాడుతున్న పార్టీ తెలుగుదేశం మాత్రమే అన్నారు. అందరితో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెమ్మసాని నాగేశ్వర రావు, కౌన్సిలర్ షేక్ షకీల, పట్టణ అధ్యక్షులు అయూబ్ ఖాన్, పీవీ సురేష్, షమీంఖాన్, లాయర్ సైదా రావు, మీసాల శ్రీనివాసరావు, పత్తి పూర్ణచంద్ర టరావు, నరసింహా రావు, తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కారంపూడి : పట్టణంలోని శనివారం సీడాప్ సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతంలోని నిరుద్యోగ యువతీ యువకులు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలను ప్రతి ఒక్క యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఈ ఓ పి ఆర్ డి కసన్య నాయక్ సర్పంచ్ సరస్వతి బాయ్ బాలు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా జాబ్ కోఆర్డినేటర్ లక్ష్మి మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్,ఐటిఐ, డిప్లమా ,పాలిటెక్నిక్, పీజీ విద్యార్థులు, కలిగిన 18 నుండి 35 ఏళ్ల వయసున్న అభ్యర్థులు ప్రభుత్వ రూపొందించిన లింక్ క్యూఆర్ కోడ్ ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలని నిరుద్యోగ యువతీ యువకులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ఉపాధి హామీ పథకంలో 100 పని దినాలు పూర్తయిన సభ్యులకు శిక్షణ కాలంలో 300 రూపాయలు వేతనంగా చెల్లించినట్లు తెలిపారు. వివరాలకు 7288059665 ను సంప్రదించాలని జాబ్ కోఆర్డినేటర్ తెలిపారు.

న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహణ

విశాలాంధ్ర-యడ్లపాడు: రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ,అమరావతి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గుంటూరు ల వారి ఆదేశాల మేరకు చిలకలూరిపేట మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ అండ్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ (జూనియర్)కే. నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సు చట్టం పై శనివారం యడ్లపాడు లో సదస్సు నిర్వహించారు. సచివాలయంలో జరిగిన ఈ సదస్సులో పలువురు న్యాయవాదులు, పోలీసులు, అధికారులు హాజరైనారు.

టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- నరసరావుపేట: పట్టణంలో శని వారం ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు పార్టీ జెండాను ఎగరవేశారు అనంతరం నాయకులు కార్యకర్తలకు ఉత్తమ కార్యకర్తల అవార్డులు అందించారు. పల్నాడు జిల్లా పార్టీ కార్యాలయంలో పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరావు తో కలిసి ఎమ్మెల్యే పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారుబి ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా"చదలవాడ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుజాతి ఔన్నత్యం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



విశాలాంధ్ర - కారంపూడి : పట్టణంలో శనివారం ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు టిడిపి నేత ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం నందమూరి రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు పునాదులు వేసిన ఘనత నందమూరి. రామారావుకే దక్కుతుందన్నారు. పంగులూరి. అంజయ్య, చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, ఎస్.పి.ఆర్ కృష్ణ, కర్ణం. సైదారావు, భవిరిశెట్టి. పూర్ణచంద్రరావు, బాణావత్ బాలు నాయక్, గాడిపత్తి. పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

కళాకారులకు సన్మానం

విశాలాంధ్ర-వినుకొండ: ప్రపంచ రంగస్థల కళాకారుల వారోత్సవాల్లో భాగంగా వినుకొండ నియోజకవర్గ ప్రాంత కళాకారుల సంఘం 6వ వార్షికోత్సవం శుక్రవారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన సీనియర్ కళాకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జాషువా సమాఖ్య అధ్యక్షుడు చిలకల జాన్ సుందరరావు, పౌరాణిక నాటకానికి చెందిన రామాపురం వేంకటేశ్వర్లు, సీనియర్ హార్మోనియం వాయిద్య కళాకారుడు బద్దుల వీరాంజనేయులు, హరికథా భాగవ తారిణి సిద్దు. నాగమల్లేశ్వరి, సన్మానించారు. ఈ కార్యక్రమానికి వినుకొండ ప్రాంత కళాకారుల సంఘ అధ్యక్షుడు కుంపటి. మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సూరాబత్తుని. వెంకటేశ్వరావు, సర్నె పోగు ఎజ్రా, ప్రకృతి చెన్ను పల్లి. గోవింద్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అనంతరం “రౌడీ సింహాలు” నాటకాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు ప్రకాశం బాపట్ల జిల్లాల నుంచి ప్రజలు భారీగా తరలి వచ్చి తెల్లవారుజాము నాలుగు గంటల వరకూ వీక్షించి నాటకాలకు వన్నె తగ్గలేదని నిరూపించారు.

అప్పలరాజుకు పరామర్శ

విశాలాంధ్ర-విజయపురిసౌత్: స్థానిక మత్యకారుల సంఘం అధ్యక్షుడు మైలపల్లి అప్పలరాజు ఇటీవల అనారోగ్యానికి గురవడంతో మాచర్ల ఎమ్మెల్యే జూల కంటి బ్రహ్మారెడ్డి ఆదేశాలతో మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి ఆధ్వర్యంలో టీడీపీ నేతలు శనివారం అప్పలరాజు ను పరామర్శించారు. అప్పలరాజు స్వగృహానికి వెళ్లి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.నేరేటి వీరాస్వామి మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అండగా ఉంటారని అప్పలరాజుకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు,ఆడెపు కోటయ్య, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఊరే మార్క్,గంటా ధనుంజయ రావు,మాజీ ఎంపీపీ గన్నేబోయిన వెంకటేశ్వర్లు, గుండెబోయిన గోపిరాజు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర- సత్తెనపల్లి రూరల్: తెలుగు పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని నందిగామ గ్రామంలో ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. సత్తెనపల్లి నియోజకవర్గ యువనాయకులు గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు ఎన్టీఆర్ బొమ్మకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు సత్తెనపల్లి మండల అధ్యక్షుడు ఆళ్ల అమరేశ్వర రావు, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆళ్ల సాంబయ్య, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి, వక్కంటి అజయ్ కుమార్, నందిగామ గ్రామ సర్పంచి బలిజేపల్లి రమాదేవి, తోట అంబిక తాతినేని సాంభశివరావు పాతూరి అచ్చయ్య, బలిజేపల్లి విజయ్ కుమార్, శొంఠినేని మార్కండేయులు, గంగినేని జగన్నాధం, కోళ్ల సుబ్బారావు, ఆళ్ళ అనంత కోటేశ్వరరావు, గద్దం రమేష్, కంచెటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నెహ్రూనగర్‌లో..

విశాలాంధ్ర- మాచర్ల : టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లల్లో ఏర్పాటు చేసిన టిడిపి జెండాలను ఆవిష్కరించారు. అనంతరం నెహ్రూ నగర్ లో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారన్నారు. నాయకులు యనముల కేశవరెడ్డి, ఆవుల వెంకటేశ్వర్లు, వజ్రం నాయక్, కందుల ఆదినారాయణ రెడ్డి, మద్దిగపు వెంకటరామిరెడ్డి, షేక్ మస్తాన్ వలి, జుజ్జూరి ఖలీల్, గొబ్బూరి కొండలు, ఆదం షఫీ, తిప్పారెడ్డి, వందనం, ఏసోబు, సయ్యద్ మస్తాన్ వలి, కొమెరా శివ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - దాచేపల్లి : టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం నగర పంచాయతీ సహా మిగతా గ్రామీణ మండలంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాచేపల్లి, నడికుడి, నారాయణపురం తదితర ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు కలిసి ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్ర పటాలకు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

టీడీపీ ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర – రెంటచింతల : తెలుగు ప్రజలకు ఏకైక ఆశా దీపంగా తెలుగుదేశం పార్టీ కలకాలం నిలుస్తోందని టీడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రెంటచింతలలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల టీడీపీ అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి ఆధ్వర్యంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా రెంటచింతల బస్టాండ్ సెంటర్లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజారెడ్డి, బోడపాటి రామకృష్ణ, రాజ్ కుమార్, మామిడి రవి, థామస్, జ్ఞానయ్య, సిద్దయ్య, శౌర్రెడ్డి, రాయపరెడ్డి, ఇన్నారెడ్డి, అప్పయ్య, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-విజయపురిసౌత్: తెలుగు దేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయపురిసౌత్ శనివారం ఘనంగా నిర్వహించారు. మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వీరాస్వామి మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ పార్టీని స్థాపించారన్నారు. స్థానిక టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు,ఆడెపు కోటయ్య,డా. బసివిరెడ్డి,బొబ్బిలి చంద్రశేఖర్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఊరే మార్కండేయ వెంకటేశ్వర్లు, గంటా ధనుంజయ రావు పాల్గొన్నారు.

మున్సిపల్ అత్యవసర సమావేశం

విశాలాంధ్ర-తెనాలి : మున్సిపల్ నియమావళికి అనుగుణంగా అధికారులు పనిచేయడం లేదని, కనీసం కౌన్సిలర్లకు వార్డులలో జరిగే అభివృద్ధి పనుల వివరాలు తెలియపరచకపోగా వారిని కనీసం ప్రారంభోత్సవాలకు పిలవకుండా అమర్యాదగా వ్యవహరిస్తున్నారని వైఎస్సార్ సిపి, టిడిపి, జనసేన పార్టీల కౌన్సిలర్లు అధికారులపై ధ్వజమెత్తారు. పద్ధతి మార్చుకోవాలని లేని పక్షంలో కౌన్సిల్‌కు ఉన్న అధికారులతో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ కౌన్సిల్ హాలులో మున్సిపల్ సాధారణ, అత్యవసర సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షత వహించారు. మొదటి అంశం చదవడం పూర్తికాగానే బుర్రిపాలెం రోడ్డులోని రైతు బజారు వద్ద నూతనంగా నిర్మించే తాత్కాలిక షాపుల కోసం రూ.32 లక్షలు ఎందుకని వైఎస్సార్ సిపి కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి, టిడిపి కౌన్సిలర్ అడుసుమల్లి వెంకటేశ్వరరావులు ప్రశ్నించారు. వెంటనే పనులు రద్దు చేయాలని కోరారు. పరిశీలిస్తామని ఛైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. పట్టణంలో జరిగే ప్రతి చిన్న అభివృద్ధి పనిపై కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత అధికారులపై ఉందని దానిని అమలు చేయాలని ఛైర్‌పర్సన్ రాధిక, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నలు అధికారులను ఆదేశించారు. మరోసారి ఫిర్యాదు రాకుండా చేసుకోవాలన్నారు. ఇంజనీరింగ్ అధికారుల పనితీరుపై వైఎస్సార్ సిపి కౌన్సిలర్లు తాడిబోయిన రామయ్య, పేరం సంజీవరెడ్డి, టిడిపి కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే కౌన్సిలర్ హక్కులను కాపాడేందుకు వీలుగా ఒక కమిటి ఏర్పాటు చేయాలని, పని చేయని అధికారులపై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకునే హక్కును అమలు చేయాలి కోరుతూ అన్ని పార్టీల కౌన్సిలర్లు సంతకాలు చేసిన వినతి పత్రాలను ఛైర్‌పర్సన్‌కు అందజేశారు. పూలే కాలనీలో మంచినీటి సమస్య అధికంగా ఉందని, దానిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని 11వ వార్డు కౌన్సిలర్ కఠారి రత్నకుమారి కోరారు. వచ్చే నెలలో పైప్‌లైన్ పనులు ప్రారంభించి త్వరగా పనులు పూర్తి చేస్తామని మున్సిపల్ కమిషనర్ హామీ ఇచ్చారు. 27వ వార్డు పరిధిలో డొంకరోడ్డులో మంచినీటి సమస్య ఉందని దానిని పరిష్కరించాలని టిడిపి కౌన్సిలర్ బోయపాటి అరుణ కోరారు. 31వ వార్డు కౌన్సిలర్ గోగిరెడ్డి మానసారెడ్డి అమరావతి ఫ్లాట్స్‌లోని పలు రోడ్లలో పాచ్ వర్కులు చేయాలని కోరారు. టెండర్లను పిలిచి పనులు ప్రారంభిస్తామని ఎఈ సుబ్బారావు తెలిపారు. సమావేశంలో వైస్‌ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగమణి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అసిస్టెంట్ కమిషనర్ వి.యం. లక్ష్మీపతిరావు, పలువిభాగాల అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర-దుర్గి: మండల కేంద్రమైన దుర్గిలో శనివారం టీడీపీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బస్టాండ్ సెంటర్లలో ఉన్న పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారకరా మారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివా ళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. పగడాల చెన్న, జక్కా కొండలు, వెలిదండి శ్రీనివాసరావు, కటకం రాంమోహనరావు,సింగు నాగేశ్వరరావు, బొల్లే దుల శాంతి,రేవల్లి ఎల్లయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందుకు జంగా కృష్ణమూర్తి హాజరు

విశాలాంధ్ర – దాచే పల్లి : మండల అంజుమన్ కమిటీ అధ్యక్షుడు మౌలానా ముస్తఫా ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు టీడీపీ పొలకమండలి సభ్యుడు జంగా కృష్ణ మూర్తి హాజరయ్యారు. గామాలపాడు లోని మహమ్మదీయ మసీదులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో తొలుత ప్రత్యేక నమాజు చేశారు. మత పెద్దలు సయ్యద్ సైజాన్, షేక్ జానీబాష, షేక్ షరీఫ్, రఫీ, ఫారూఖ్, యూనుస్, షమ్మీ తదితరులు పాల్గొన్నారు.

మీ-సేవ కేంద్రాలు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-నూజెండ్ల: మీ-సేవ కేంద్రాలు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డి ఎల్ డి ఓ వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన నూజెండ్లలో మీసేవ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ ఆర్ ఎస్ కాల్స్ ఫిర్యాదులపై మీసేవ కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగిందని పారదర్శకంగా పని చేయాల్సిన మీసేవ కేంద్రాలు నిబంధనలు అతిక్రమించి రైతుల వద్ద నుండి అధికరుసుము వసూలు చేసినట్లు తేలితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

టీడీపీ ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర-గురజాల: పట్టణంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మండల పరిధి గ్రామాలలో పార్టీ జెండా రెపరెపలాడింది. స్థానిక గుంటూరు రోడ్‌లో గల టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ మండల కన్వీనర్ జమ్మి గుంపుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరి గిన ఆవిర్భావ వేడుకలలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు. వేడుకలలో పాల్గొన్న నాగార్జునసాగర్ జవహర్ కెనాల్ ప్రాజెక్టు ఛైర్మన్ పులుకూరి కాంతారావు మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం తరువాత 9 నెలల్లోనే విజయంతో ఆంధ్రుల ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన ఘనుడు ఎన్టీఆర్ అన్నారు. నేడు సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో పార్టీ, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. మండల కన్వీనర్ జమ్మి గుంపుల లక్ష్మీ నారాయణ, పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు పోటు వీరయ్య, యాగంటి రామారావు, పోటు నాగేశ్వరరావు, ఫ్లోర్ లీడర్ నేలవల్లి వరలక్ష్మి బొల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Dasari Taruna Durga, D/o. Vasireddy Rajasekhar, R/o. F.No.502, Sri Sai Teja Annex, 8/2 Syamalanagar, Guntur of Guntur District, AP have changed my name to **Vasireddy Taruna Durga**, W/o Dasari Raveendra Babu (New Name) I henceforth be known as **Vasireddy Taruna Durga**,By:Vasireddy Taruna Durga

మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

ఓ.ఎస్.నెం.200/2023

బిట్వీన్
బ్యాంక్ ఆఫ్ బరోడా
రిప్రజెంటెడ్ బై ది మేనేజర్, వినుకొండ బ్రాంచి – వాది

ఎదిరి

దారగుంట్ల ఆదిలక్ష్మీ మరి ఒకరు – ప్రతివాదులు
టు : 2వ ప్రతివాది: బొద్దుపల్లి వెంకటేశ్వర్లు, తండ్రి కోటయ్య, డోర్ నెం.4-228, వెల్లటూరు గ్రామం, బొల్లాపల్లి మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలోని వాది అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా, వినుకొండ బ్రాంచి నుండి మీరు లోన్ తీసుకొని బాకి చెల్లించనందున మీపై వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టునందు దావా దాఖలు చేసి మీకు దావా సమను జారీ అగుటకు ఎన్నిసార్లు బత్తాలు కట్టినను మీరు దావా సమను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా... పై కోర్టునందు **వాయిదా ది.09-04-2025న** అయి ఉన్నది. ఆరోజు మీరు స్వయంగా గాని, మీ లాయరు ద్వారా గాని **ఉ॥ 10-30 ని॥లకు** పై కోర్టు నందు హాజరై మీకుగల ఆక్షేపణలను తెలుపగలరు. అట్లు మీరు వాయిదాకు హాజరు కానిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది : 09-04-2025

చాగంటి వీరాంజనేయ చౌదరి
వాది తరపు న్యాయవాది, వినుకొండ
సెల్ : 98480 21892

మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

ఓ.ఎస్.నెం.384/2023

బిట్వీన్
బ్యాంక్ ఆఫ్ బరోడా
రిప్రజెంటెడ్ బై ది మేనేజర్, వినుకొండ బ్రాంచి – వాది

ఎదిరి

పెరుసోమల అంజయ్య మరి ఒకరు – ప్రతివాదులు

టు : 1వ ప్రతివాది: పెరుసోమల అంజయ్య, తండ్రి రామసుబ్బయ్య, డోర్ నెం. 2-91, పేరురుపాడు గ్రామం, బొల్లాపల్లి మండలం, పల్నాడుజిల్లా.
2వ ప్రతివాది: గుంతనాల చిన్న నగేష్, తండ్రి వీరయ్య, డోర్ నెం. 3-74, నడిగడ్డ గ్రామం, వినుకొండ మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలోని వాది అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా, వినుకొండ బ్రాంచి నుండి మీరు లోన్ తీసుకొని బాకి చెల్లించనందున మీపై వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టునందు దావా దాఖలు చేసి మీకు దావా సమను జారీ అగుటకు ఎన్నిసార్లు బత్తాలు కట్టినను మీరు దావా సమను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా... పై కోర్టునందు **వాయిదా ది.11-04-2025న** అయి ఉన్నది. ఆరోజు మీరు స్వయంగా గాని, మీ లాయరు ద్వారా గాని **ఉ॥ 10-30 ని॥లకు** పై కోర్టు నందు హాజరై మీకుగల ఆక్షేపణలను తెలుపగలరు. అట్లు మీరు వాయిదాకు హాజరు కానిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది : 11-04-2025

చాగంటి వీరాంజనేయ చౌదరి
వాది తరపు న్యాయవాది, వినుకొండ
సెల్ : 98480 21892

పార్లమెంట్ సభ్యులకు వేతనాల పెంపు సిగ్గుచేటు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పార్లమెంట్ సభ్యులు 93శాతం బడా సంపన్నులని, అటువంటి వారికి కేంద్ర ప్రభుత్వం వేతనాలు, అలవెన్సులు, పెన్షన్లు పెంచటం సిగ్గుచేటని అవగాహన సంస్థ విమర్శిస్తుందని ఆ సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్‌కు ఎన్నికైన ఏ ఒక్క సభ్యుడు కోటీశ్వరుని కంటే తక్కువ స్థాయిలో లేరని అనేక నివేదికలలో ఆధారాలు, అస్తుల వివరాలతో సహ వచ్చిన విషయాన్ని దేశ ప్రజలందరికీ తెలుసని వెల్లడించారు. పేద, మధ్యతరగతికి సంబంధించిన వారెవరూ 18వ లోక్‌సభ ఎన్నికైన వారిలో లేరని, అందరూ బిలియనీయర్లేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత పార్లమెంట్ సభ్యుల జీతం లక్ష రూపాయల నుండి ఒక లక్షా 24 వేలకు పెంచారని, రోజువారీ అలవెన్సులను 2 వేల నుండి 2500 రూపాయలకు, ఇతర పెన్షన్‌లను కూడా బాగా పెంచారన్నారు. ఇదికాక బస్సుల్లో.. రైళ్లలో.. విమానాల్లో ఉచితంగా ప్రయాణం, ఢిల్లీ నడివీధుల్లో విశాలమైన ఫ్లాట్లలో విలాస వంతమైన జీవితాన్ని గడిపే అవకాశాన్ని కేంద్రం కల్పించిందని, ఇది సిగ్గుచేటైన విషయమన్నారు.

పోక్సో చట్టంపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-గురజాల: మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సీడీపీవో ఆఫీసు నందు మహిళలకు, అంగన్వాడీ కార్యకర్తలకు ఫోక్సో చట్టంపై అవగాహన కలుగజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ 18 సంవత్సరాల వయస్సు నిండని పిల్లలపై లైంగిక దాడులు వేధింపులు మొదలైనవిని నిరోధించుటకు, దోషులను కఠినంగా శిక్షించడానికి 2012లో చట్టం రూపొందించబడినది అని తెలియజేశారు. ఈ చట్ట ప్రకారం 18 సంవత్సరాల వయసు నిండని పిల్లలపై అఘాయిత్యాలు జరిగినప్పుడు వారి వివరములు అనగా పేరు ఫోటోలు చిరునామా కుటుంబ వివరాలు స్కూలు వారు వ్యక్తిగత విషయాలు ప్రచారం కోసం వినియోగించటం బహిర్గత పరచటం నేరం అని తెలియజేశారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీనివాస రెడ్డి, సీనియర్ న్యాయవాది జానీ భాషా, లాల్ అహ్మద్ పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

గుంటూరు జిల్లా,తాడికొండ మండలం, పాములపాడు గ్రామం, డోరు నెం.4-70రు కాపురస్తులు వలేటి వీరయ్య గారి కుమారుడు వలేటి శ్రీనివాసరావు (సెల్: 9642676271) అను నేను తెలియచేయునది ఏమనగా, నా తండ్రి వలేటి వీరయ్య పేరిట గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, పాములపాడు గ్రామ సర్వే నెం. 146-ఎ3బి నందు య.1.2250 సెంట్లు భూమికి చెందిన విక్రయ దస్తావేజు నెం.482/1984 మరియు లింకు దస్తావేజు నెం.101/1974 (అమరావతి ఎస్ఆర్ఓ) ఒరిజినల్సును ది.20-03-2025న ఒక కవరులో పెట్టుకుని గుంటూరు సిటీ, డొంకరోడ్డు ఏరియాకు నా వ్యక్తిగత పనుల నిమిత్తం వచ్చాను. అంతట సదరు దస్తావేజులు జిరాక్సు అవసరమైన డొంక రోడ్డులోని ఫోటోస్టాట్ సెంటర్‌కు వెళ్ళుచుండగా దస్తావేజులు గల కవరు జారిపడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

చిలకలూరిపేట పురపాలక సంఘం

ROC.No : 370/Works/2022/E1 **Date : 28-03-2025**

E-Procurement Notice

1.	Number of Works	: 3
2.	Estimate Contract Value	: Rs. 12,37,650/-
3.	Name of Work : Transportation of drinking water through hired water tankers and repair of push carts in Chilakaluripet Municipality under General funds	
4.	Bid Document Download Start Date	: 29.03.2025 11.00 AM
5.	Bid Document Download End Date	: 04.04.2025 4.00 PM
6.	Bid Submission Closing date	: 04.04.2025 4.30 PM
7.	Name and Address of the Office	: Sri.P. Srihari babu, Commissioner, Chilakaluripet Municipality Ph : 08647- 253994. 9849906585

For other details visit https://tender.apeprocurement.gov.in

స్వచ్ఛ భారత్..... స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్..... స్వచ్ఛ చిలకలూరిపేట

Sd/- P. Srihari Babu, Commissioner
Chilakaluripet Municipality

ప్రతి కార్యకర్తకు అండగా టీడీపీ

విశాలాంధ్ర-పెద కూరపాడు: నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో జరిగిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ వెన్నా సాంబశివరెడ్డి, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, ఎమ్మెల్యే.పార్టీ ఆవిర్భావం నుండి ప్రజా సంక్షేమం కోసం పని చేస్తుందని వెల్లడించారు. .నూతన విధానాలను అమలు చేస్తూ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని వెల్లడించారు.

జీఎంసీ ప్రత్యేక కౌన్సిల్ వాయిదా

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నగరపాలక సంస్థ 2025-26 వార్షిక బడ్జెట్‌పై శనివారం ఏర్పాటు చేసిన కౌన్సిల్ ప్రత్యేక సమావేశం ప్రారంభమైన వెంటనే వాయిదా వేశారు. ఉగాది, రంజాన్ పండుగల అనంతరం ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం వాయిదా వేయాలని మెజార్టీ సభ్యుల కోరిక మేరకు నగర ఇన్‌చార్జ్ మేయర్ షేక్ సజీలా నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో చర్చించి శనివారం జరగాల్సిన సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. తదుపరి సమావేశ తేదీని త్వరలో తెలుపుతామన్నారు.

టీడీపీ ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర-తుళ్లూరు: గ్రామంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గీత మందిరం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టీడీపీ నాయకుడు కాటా అప్పారావు పార్టీ జెండాను ఎగురవేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, తెలుగు యువత మండల అధ్యక్షుడు నరేశ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెదనందిపాడు: గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రావి శివరామ కృష్ణయ్య అధ్వర్యంలో 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక ఎస్సీకాలనీలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి పార్టీజెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడిపి కార్యదర్శి దివి నాగరాజు, కుర్రా హరిబాబు, వార్డు మెంబర్ వెలినేని శివయ్య, పార్టీ నాయకులు నూతి శ్రీనివాసరావు, మేడిద సుధాకర్, మనోహర్, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పాలకుల కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలపై

పోరాటాలకు సిద్ధం కండి: సీపీఐ

విశాలాంధ్ర-నరసరావుపేట: కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల విడనాడాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏరియా కార్యదర్శి సత్యనారాయణ రాజు కోరారు. దేశవ్యాప్త సీపీఐ ప్రచార ఆందోళన కార్యక్రమంలో భాగంగా ఏడో రోజు పట్టణలోని బాబాపేటో కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజా వ్యతిరేక విధానాల్ని పాల్పడుతుందని ఆరోపించారు. కార్పొరేట్ శక్తులకి నరేంద్ర మోడీ ఊడిగం చేస్తూ, రాయితీలు కల్పిస్తూ సామాన్య మధ్యతరగతి ప్రజల పైన పెనుబారాలు మోపుతూ, విద్య వైద్యం పేదలకు అందుబాటులో లేకుండా చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఐ నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజలు, రైతులు, కార్మికులు సీపీఐ చేసే పోరాటాల్లో భాగస్వామ్యులై ప్రజా కంటకులపైన పోరాటం నిర్వహించాలని వారు కోరారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు ఉప్పల పాటి రంగయ్య, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్కె చిన్న జాను సైదా, జంగా అంకమ్మరావు, అరుణ్ జోజి, శీను బాబు, హనుమంతు, మల్లి పాల్గొన్నారు

కంటిచూపును మెరుగుపరచుకోండి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పంచేంద్రియానం నయనం ప్రధానం అంటారు... దానర్థం మానవుని శరీర అవయవాలలో నేత్రాలు ప్రధానమైన వని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి అన్నారు. కంటి చూపు లేని జీవనాన్ని ఊహించలేమని, అంతటి ప్రాధాన్యత కలిగిన కంటి చూపును మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. శంకర్ కంటి ఆసుపత్రి సహకారంతో సీపీఐ ఆధ్వర్యంలో గుంటూరు నగరంలోని నల్లగుంట ప్రాంతంలో శుక్లాల ఆపరే షన్ క్యాంప్ శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కోట మాల్యాద్రి మాట్లాడుతూ నగరంలో సీపీఐ ఆధ్వర్యంలో ఇప్పటికే పాతగుంటూరు, అశోకనగర్, శారదకాలనీ, ఏటీ అగ్రహారం, శివనాగరాజ్ కాలనీ, స్వర్ణభారతినగర్, చంద్ర రాజేశ్వరరావు నగర్, ప్రగతి నగర్ తదితర ప్రాంతాలలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించారని తెలిపారు. అదేవిధంగా నల్లగుంటలో ఉన్న పేద, మధ్యతరగతి ప్రజలు కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోని కంటి చూపును మెరుగుపరచుకోవాలని సూచించారు. అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్యాన్ని వ్యాపారంగా చూస్తున్నాయని, ఈ పరిస్థితుల్లో సీపీఐ ఆధ్వర్యంలో ఈ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సీపీఐ ప్రజా సమస్యలపై ధర్నాలు, ఊరేగింపులకే పరిమితం కాకుండా గుంటూరు నగరంలోని కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి శంకర్ కంటి వైద్యశాల ద్వారా ఆపరేషన్లు చేయిస్తారని, నగరంలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు సైతం చేయిస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, భీమవరపు శ్రీనివాసరావు, సైదులు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ నివారణకు ఈగల్ క్లబ్స్: కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: జిల్లాలో ఈగల్ క్లబ్స్ ద్వారా డ్రగ్స్ నియంత్రణ కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు. ప్రతి కళాశాలలో ఔత్సాహిక విద్యార్థులు, తల్లిదండ్రులతో ఈగల్ క్లబ్ ఏర్పాటు చేసి విద్యార్థులలో డ్రగ్స్ వినియోగాన్ని నియంత్రించేందుకు కార్యక్రమాలు చేపడతామన్నారు. డ్రగ్స్ వినియోగంపై ఈగల్ క్లబ్స్ సమాచారం అందిస్తాయన్నారు.శనివారామం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాస రావు నార్కోటిక్స్ నియంత్రణ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఆహ్లాదం కోసం కాలేజీ విద్యార్థులు అవలంబిస్తున్న నూతన మార్గాలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యక్తుల ప్రవర్తనపై అవగాహన కోసం పోలీసు, ఎక్సైజ్ శాఖలు ప్రత్యేకంగా ఇంటెలిజెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కాలేజీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని 'డ్రగ్స్ వద్దు బ్రో ' అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. హైవేలపై అనుమాస్పద ప్రాంతాల్లో వాహనాల నిలుపుదల, పాన్ షాపుల వద్ద అసాధారణ అమ్మకాలను గుర్తించాలన్నారు. డ్రగ్స్ బాధితుల కోసం జిల్లా వైద్యశాలలో డీ అడిక్షన్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కృష్ణ ప్రియ, ఆర్డీవోలు మధులత, మురళీ కృష్ణ, డీఎంహెచ్ఓ రవి తదితరులు పాల్గొన్నారు.

పేదలల అభ్యున్నతే లక్ష్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : నాలుగు దశాబ్దాలకు పైగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తున్న పార్టీ తెలుగుదేశం అని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ పార్టీ కార్యాలయం వద్ద స్వర్గీయ ఎన్టీఆర్ ప్రతిమకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి పార్టీ జెండా ఆవిష్కరించారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో యువనేత లోకేష్ సారధ్యంలో తెలుగు జాతి ఉన్నంతవరకు వారి పక్షాన నిలిచి అభివృద్ధి కోసం పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పాండురంగ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు గండికోట వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు కనిగిరి శ్రీనివాసరావు వడ్డవల్లి సర్వేశ్వరరావు, షేక్ బాబావలి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, తురక వీరాస్వామి, లెక్కల వెంకటేశ్వర్లు, మల్లెల ఆదినారాయణ, బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

మెంటల్ హెల్త్, కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-దుర్గి: మెంటల్ హెల్త్ అండ్ కెరీర్ గైడెన్స్ కార్యక్రమం పై సైకాల జిస్ట్, కౌన్సిలర్ ప్రేమ్ కుమార్ విద్యార్థినులకు అవగాహనా కల్పించారు. శనివారం మండ లకేంద్రం లో కస్తూరి బా గాంధీ గురుకుల బాలికల విద్యాలయం లో ప్రిన్సిపాల్ ఆకుల ఆశాజ్యోతి అనుమతితో వి ద్యార్థులకు ఇచ్చిన సందేశం ఎంతో ప్రేరణగా నిలిచింది. మానసిక దృఢత్వం అనేది వ్యక్తిగత విజయానికి మూలస్తంభం అన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం అ న్నట్లు, మంచి ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే అన్ని లక్ష్యాలను చేరుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమములో స్కూల్ ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

పారా లీగల్ వాలంటీర్లకు శిక్షణ

విశాలాంధ్ర-గురజాల: రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు గురజాల మండలం న్యాయ సేవాధికారా సంస్థ వారి ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జి వై శ్రీనివాసరావు అధ్యక్షతన కొత్తగా నియమించిన పారా లీగల్ వాలంటీర్లకు ట్రె నింగ్ క్లాసులు శనివారం నిర్వహించారు. గురజాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంటు యం శ్రీనివాస రెడ్డి, సీనియర్ న్యాయవాదులు చల్లా రామి రెడ్డి, షేక్ జానీ భాషా, కనకం ఆదినారాయణ, ఆచంట శ్రీనివాస రావు, డివి రాధాకృష్ణమూర్తి అవగాహన కలుగజేశారు.

సంకల్ప జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఇంటర్ బోర్డు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న సంకల్ప జూనియర్ కళాశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యశ్వంత్ రఘువీర్ డిమాండ్ చేశారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో శని వారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా పెదపలకలూరులో ఎటువంటి ప్రభుత్వ ఇంటర్ బోర్డు అనుమతులు లేకపోయినా సంకల్ప జూనియర్ కళాశాల నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలోతొక్కి అక్రమంగా అడ్మిషన్స్ చేసి విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుంచి లక్షలు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ఆకర్షించడానికి 2025 ఏప్రిల్ 3న స్కాలర్‌షిప్ టెస్ట్ పేరుతో స్కాలర్‌షిప్ ఇస్తామంటూ మాయ మాటలు చెప్పి పరీక్ష నిర్వహించబోతున్నారని అన్నారు. తక్షణమే ఈ కళాశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్‌మీడియట్ బోర్డు అధికారులను డిమాండ్ చేశారు. కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు పరీక్షలు పూర్తి చేసుకుని పది రోజులు కూడా కాకముందే ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ బ్రిడ్జి కోర్సులు పేరుతో తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు సాయి, ప్రత్తిపాడు నియోజకవర్గ కార్యదర్శి ప్రసన్న, వంశీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్, గల్లా మాధవి, రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్, డేగల ప్రభాకర్, జోన్ 5 ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర తదితర నాయకులు హాజరై తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దగా పడ్డ తెలుగు ప్రజలను ఢిల్లీ నడివీధిలో తలెత్తుకు తిరిగేలా పార్టీ స్థాపించి 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగువాడి సత్తా చాటిన యుగపురుషుడు అన్న ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే మార్గదర్శకమని అన్నారు. తెలుగుజాతి భువిపై ఉన్నంతకాలం అన్న ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి శేషగిరిరావు, చిట్టాబత్తిన శ్రీనివాసరావు (చిట్టిబాబు), మద్దిరాల ఇమ్మానుయేల్, కసుకుర్తి హనుమంతరావు, వద్రాణం హరిబాబు, నిమ్మల శేషయ్య, కంచర్ల శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

వాడి వేడిగా కౌన్సిల్

విశాలాంధ్ర-పెడన : పదేళ్ల క్రితం పట్టణంలోని 353 సర్వే నెంబర్లో ఆక్రమణకు గురై తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న 18 సెంట్లు స్థలానికి సంబంధించిన అంశంపై శనివారం జరిగిన పెడన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం వాడిగా వేడిగా జరిగింది. తాము కోరినప్పటికీ ఈ అంశాన్ని ఎజెండాలో ఎందుకు చేర్చలేదని వైసీపీ సభ్యులు కటకం ప్రసాద్ గరికి ముక్కు చంద్ర బాబు కమిష నర్ గోపాల్ రావును ప్రశ్నించగా అనివార్య కారణా లవల్ల ఈ అంశాన్ని ఎజెండాలో పెట్టలేకపోయా మని వచ్చే సమావేశంలో ఈ అంశాన్ని తప్పకుండా ఎజెండాలో చేర్చుతానని గోపాలరావు బదులి చ్చారు. అందుకు అంగీకరి ంచని ప్రసాద్ చంద్ర బాబులు ఈ సమావేశంలోనే 18 సెంట్లు ఆక్ర మణ అంశాన్ని టేబుల్ అజెం డాగా చేర్చాలని పట్టుబట్టారు. ఈ అంశాన్ని టేబుల్ అజెండాగా పెట్టటం వల్ల కొన్ని ఇబ్బం దులు ఉన్నాయని కనుక తదుపరి సమావేశంలో అంశాన్ని ఎజెండాలో చేర్చుతానని కమిషనర్ మరోసారి బదులు ఇచ్చారు. అంశాన్ని టేబుల్ అజెండాగా పెట్టమని చైర్పర్సన్ ఆదేశించినా కమిష నర్ స్పందించలేదు. దీంతో చంద్రబాబు ప్రసాదులు ఆక్రమణ అంశాన్ని టేబుల్ అజెండా లో పెట్టాల్సిందేనని పదేపదే డిమాండ్ చేశారు. సభ్యులు ఇలా వ్యవహరిస్తే ఈ మున్సిపాలిటీలో తనతో పాటు ఎవరు పని చేయలేరని కమిషనర్ అసహన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి చెందిన 18 సెంట్లు స్థలం ఆక్రమ ణకు గురైన మాట వాస్తవమేనని అయితే అప్పట్లో తహసీల్దార్ స్థలాన్ని స్వాధీనం చేసుకొని హద్దులు నిర్ణయించి పురపాలక సంఘానికి అప్పగి ంచారని కమిషనర్ వివరించారు. ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైతే ఆక్రమణదారులపై చర్యలకు కమిషనర్ వెనకాడుతు న్నారని ఈ అంశాన్ని అజెండాలో పెట్టడానికి కూడా నిరాకరిస్తు న్నారని ప్రసాద్ చంద్రబాబు ఆరోపించారు. తమ మాట వినకపోతే కలెక్టర్ డిఎమ్ఎలకు ఫిర్యాదు చేస్తామని వారు కమిషనర్ను హెచ్చరించారు. మున్సిపా లిటీకి సకాలంలో డబ్బు చెల్లించేలా చర్యలు తీసుకోవా లని 19వ వార్డు కౌన్సిలర్ సిరివెళ్ల జై యేసు అధికారు లకు సూచించారు. మహాత్మా గాంధీ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లోని ఆక్రమణలను తొలగించే విషయంలో అధికా రులు పక్షపాతంగా వ్యవహరి చారని వైస్ చైర్మన్ ఎండి కాజా ఆరోపించారు. కొందరు ఆక్రమణలను తొలగిం చడం మరి కొందరు ఆక్రమణలు ఉంచే యడం సమంజ సం కాదని అన్నారు. సభ్యులకు అధికా రులు సరైన సమాచారం ఇవ్వ టం లేదని కౌన్సిలర్ మట్టా. పావని ఆరోపిం చారు. అధికారులు సరైన సమాచారంతో సమావే శాలకు హాజరు కావాలని ఆమె సూచించారు. మేనేజర్ మట్టా రాజా టిపిఓ బళ్ల.సృజనకుమారి ఆర్ ఐ పామర్తి వెంకటేశ్వ రావు ఏఈ కాగిత రామాంజనేయులు శానిటేషన్ ఇన్స్పెక్టర్ హరి కిషోర్ పాల్గొన్నారు.

టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం శనివారం (ప్రజా వేదిక)లో పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు టిడిపి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, ర్యాలీగా ఎన్టీఆర్ స్టేడియంలోని నంద మూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్, జ్యోతిబా పూలే వంటి మహాశయుల స్ఫూర్తితో 1982లో తెలుగుదేశం పార్టీని అన్న ఎన్టీఆర్ ప్రకటించారన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు దింట్యాల రాంబాబు, నాయకులు డా।। గోర్టి సత్యనారాయణ, కంచర్ల సుధాకర్ వార్డ్ ఇన్చార్జులు, మాజీ కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

పురుగు మందులు అధికంగా వాడకంతో భూసారం తగుతుంది : ఏడీఏ సునీల్

విశాలాంధ్ర-గన్నవరం : రైతులు అధికంగా ఎరువులు పురుగు మందులు వాడటం వల్లా భూసారం తగ్గుతుందాని ఏ డి యం సునీల్ అన్నారు. శుక్ర వారం గన్నవరం మండలంలో యం డి ఒ కార్యాలయం మీటింగ్ హాలు నందు కన్వర్జేన్స్ మీటింగ్ నిర్వహించడం జరిగినది. ఈ మీటింగ్లో వ్యవసాయ శాఖ నుండి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎం సునీల్ మండల అగ్రికల్చర్ ఆఫీసర్, గ్రామంలో ఉన్నటువంటి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, జె బి ఎస్ యఫ్ నుండి మాస్టర్ ట్రైనర్ సులోచన, గ్రామ పరిధిలో ఉన్నటువంటి ఐసిఆర్ పి లు,ఏ పి యం సాంబశివరావు వారి పరిధిలో ఉన్నటువంటి వివోఏలు ఈ ట్రైనింగ్లో పాల్గొని ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ ప్రణాళికలను వివరించారు. కార్యక్రమంలో ఏడిఏ ఎం సునీల్ , ఎం ఏ ఓ వై రజని, మాస్టర్ ట్రైనర్ సులోచన , శ్రీనివాస్ , ఏ పియం ప్రోగ్రెస్ ఫార్మర్స్, చిన అవుట పల్లి సర్పంచ్ , కొండపావులూరు సర్పంచ్ పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో ఇఫ్తార్

విశాలాంధ్ర-ఏ కొండూరు : ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ ఏ కొండూరు మండలం లోని రామచంద్రా పురం గ్రామంలో పవిత్ర రంజాన్ ఉపవాసాల సందర్భంగా శుక్రవారం గ్రామంలో ముస్లిం మైనార్టీ సోదరులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ కార్యక్రమానికి తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాస్రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రంజాన్ మాస నెలలో ప్రతి ముస్లిం సోదర సోదరీమణులు ఉదయం నుండి సాయంత్రం వరకు ఉపవాసం ఉండి పవిత్ర రంజాన్ మాసాన్ని భక్తి శ్రద్ధలతో ప్రార్థనలతో నిర్వహించుకుంటారని ఆయన చెప్పారు. ఈ కార్యక్ర మంలో మండల టిడిపి అధ్యక్షులు గద్దె కృష్ణారెడ్డి రామచంద్రాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు కే శ్రీనివాసరావు వనపర్ల డేవిడ్ రాజు న్యాయంపల్లి రామకృష్ణ మోర్ల తిరుపతిరావు బెజవాడ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మసీదు నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మసీదు కమిటీ నూతన కమిటీ ఎన్నికైన నూతన కమిటీని మసీదు పెద్దలు ప్రకటించారు. ఇప్పటి వరకు అధ్యక్షునిగా పనిచేసిన షేక్ బాజీబాబా పదవీకాలం ముగియటంతో ఎన్నికలను నిర్వహిం చారు. ఈ ఎన్నికల్లో షేక్ జాని అధ్యక్షునిగా ఎన్నిక వ్వగా, షేక్ యాసిన్ ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని పలువురు ముస్లిం ప్రముఖులు అభినందించారు.

రంజాన్ తోఫా అందజేత

విశాలాంధ్ర - గుడివాడ : పేద ముస్లిం సహోదరుల అనందంగా రంజాన్ పండుగాను నిర్వహించుకోవడానికి తమ వంతు సహకరంగా రంజాన్ తోఫాను అందజేస్తున్నట్లు బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ అన్నారు. శనివారం స్థానిక ముబారక్ సెంటర్ల్లో ముస్లీం సోదరీమణులకు రంజాన్ తోఫాతో పాటు దుస్తులను అందజేశారు. ఆర్కె మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరీమణులకు రంజాన్ తోఫా, గానుగుల రాజా, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీనే పేదలకు అండ : కాకరాల

విశాలాంధ్ర - గుడివాడ : పేద మధ్య తరగతి కోసం అహర్నిసలు కృషి చేసేంది టీడీపీ పార్టీ అని రామపురం సర్పంచ్ కాకరాల సుభాష్చంద్రబోసు (సురేష) అన్నారు. శనివారం నందివాడ మండలం వెన్ననపూడి గ్రామంలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను సర్పంచ్ కాకరాల సురేష్ ఎగరవేసి, నందమూరి తారకరామారావు విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెన్ననపూడి గ్రామ సర్పంచ్ అరవ బాబి, నాయకులు సూరపనేని సురేష్, భాస్కరరావు, పాల్గొన్నారు.

పండుగల విశిష్టతను తెలుసుకోవాలి

విశాలాంధ్ర-ఉయ్యూరు : విద్యార్థిని దశనుండే విద్యార్థులు భారతీయ పండుగలు వాటి విశిష్టతను గురించిఅవగాహన కలిగి ఉండాలని స్థానిక ఉయ్యూరు పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎంకే బాబు ఉద్బోదించారు. శనివారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉగాది పండుగ వేడుకలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూ పండుగలు ప్రతి దానిలో ఒక ఆరోగ్య సూత్రం దాగి ఉందని, సీజనల్ వారీగా మనిషి అవలంబించవలసిన మార్గాలను ఈ పండుగలు సూచిస్తాయి అన్నారు. విద్యార్థులు సంస్కృతి సంప్రదా యాలను మరువకూడదని ఎంత ఉన్నత శిఖరంలో అధిరోహించిన భారతీయ మూలాలను మర్చిపోకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీతోనే సంక్షేమం..అభివృద్ధి

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫతావుల్లా అన్నారు. శనివారం విజయవాడ కొత్తపేట గణపతి రావు రోడులోని కిద్మత్ ఘర్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫతావుల్లా మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం అనే నినాదంతో ప్రజల గుండెచప్పుడుతో నందమూరి తారక రామారావు నేతృత్వంలో టీడీపీ జాతీయ స్థాయిలో ప్రజలకు గుర్తింపు తెచ్చిందన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) ఆదేశాల మేరకు బైక్ ర్యాలీతో రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ అధ్యక్షుడు జాహీద్, అన్వార్, ఇమ్రాన్, శంకర్, అలీ, మధు, ఫిరోజ్, అమానుల్లా, పద్దాది రవీంద్ర, చంద్రశేఖర్, జాఫర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరికి ఉగాది విశిష్ట పురస్కారం

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): గత ఐదు దశాబ్దాల పైగా సాహిత్య సాంస్కృతిక సేవా రంగాల్లో విశిష్ట సేవలు అందించిన కవి, రచయిత, సంపాదకులు, స్వచ్ఛంద సేవకులు కొల్లూరిని ఉగాది విశిష్ట పురస్కారం అందుకోను న్నారు. ఆదివారం ఉదయం 9గంటలకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే విశ్వావసు ఉగాది వేడుకల్లో పురస్కారం అందుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతిక సమితి నుండి ఆహ్వానం అందింది. కొల్లూరి మినీ, దీర్ఘ కవితలు, సామాజిక స్పృహ కలిగిన అనేక రచనలు చేశారు. పలు గ్రంథాలను రచించారు. వైవిధ్య భరితమైన సాహిత్య కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లూరికి సాహితీ ప్రముఖులు, లయన్స్, వాకర్స్ మిత్రులు పలువులు అభినం దనలు తెలియజేశారు. అలాగే ఎక్స్రే ప్రధాన కార్యదర్శి బీ.ఆంజనేయరాజు, సి హెచ్వీ.సుబయ్య ప్రత్యేక అభినందనలు తెలిపారు.

సూర్యచంద్రులు ఉన్నంతకాలం టీడీపీ జెండా రెపరెపలాడుతుంది: ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

విశాలాంధ్ర నందిగామ: సూర్య చంద్రులు ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడుతుం దని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం జెండాను బుజస్కందాలపై మోస్తున్న కార్యకర్తలే నిజమైన దేవుళ్ళు అని అన్నారు శనివారం 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాలను నందిగామ నియోజకవర్గంలో పలుచోట్ల కూటమి నేతలతో కలిసి ఘనంగా నిర్వహించారు 7,10,13 వార్డులతో పాటు నందిగామ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి కార్యకర్తల నడుమ భారీ కేక్ కట్ చేశారు అలాగే మాజీ మంత్రి కే దీపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే పేదలకు ఓ భరోసా అని పేదలకు తిండి, కట్టుకోవడానికి గుడ్డ, ఉండటానికి పక్కాఇల్లు నిర్మించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని అన్నారు నాడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ప్రవేశపెట్టిన కిలో రెండు రూపాయల బియ్యం నేటికీ కొనసాగుతుందని గుర్తు చేశారు ఒకప్పుడు మద్రాసిలు అనే ముద్ర తెలుగువారిని మద్రాస్ సీలు కాదు తెలుగువారు అని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చేలా చేయాలన్న ఎన్టీఆర్ ఆలోచన మేరకు ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని తెలుగు వారంటే తెలుగు వారే అన్న అభిప్రాయాన్ని తీసుకువచ్చారన్నారు. ఎప్పటికీ ఎప్పటికీ ప్రజా సంక్షేమం ప్రజాభివృద్ధి లక్ష్యంగా టిడిపి ముందుకు వెలుతుందని అదే పార్టీ వ్యవస్థాపకుడు మహనీయుడు ఎన్టీఆర్ ఇచ్చే అసలైన గౌరవమని అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్ర ముగ్ధులను చేసిన చిత్ర గీతాలాపన

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ఎన్టీఆర్ ప్రణవి మ్యూజికల్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కౌతాపూర్ణానందం కళా వేదికపై జరిగిన సినీ సంగీత విభావరి శ్రోతలను మంత్ర ముగ్ధ లను చేసింది. టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ఎన్టీఆర్ చిత్రపటా నికి అతిథులుగా విచ్చేసిన సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, టిడిపి నాయకులు నవనీతం సాంబశివరావు, పెరుమాళ్ళ గురునాథం, ప్రణవి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కారుమంచి రాజు, బండి ఆది సురేంద్ర తదిత రులు పూలదండలు వేసి అంజలి ఘటించారు.

20 లక్షల పైగా హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్ కార్డుల జారీ

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : 20 లక్షల పైగా టాటా న్యూ హెచ్‌డీ ఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డులను జారీ చేసినట్లు టాటా న్యూ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. తద్వారా దేశవ్యాప్తంగా కస్టమర్లకు మరింత విలువను చేకూరుస్తూ, ప్రయోజనాలను అందించడంలో కార్డు విజయవంతమైనట్లు వివరించాయన్నారు. కొత్తగా జారీ అయిన కార్డుల్లో గణనీయమైన వాటాతో ఇది దేశవ్యాప్తంగా వేగవంతంగా, వినియోగదారుల విశ్వాసాన్ని, విశ్వసనీయతను దక్కించుకుందన్నారు. క్రెడిట్ కార్డ్ వినియోగ అనుభవాన్ని విప్లవాత్మకంగా తీర్చిదిద్దేందుకు, వినియోగదారులకు మరింత పారదర్శకమైన, ఉపయోగకరమైన ప్రయోజనాలను అందించేందుకు టాటా డిజిటల్ కట్టుబడి ఉందన్నారు. దేశవ్యాప్తంగా మెట్రోపాలిటన్ చిన్న పట్ట ణాల్లో కూడా వివిధ వర్గాల వారికి అందుబాటులో ఉండటం దీని ఆకర్షణీ యతను సూచిస్తోందన్నారు. విద్యార్థులు, రిటైరీలు, గృహిణులు స్వయం ఉపాధి పొందే వారులాంటి కొత్త కస్టమర్లకు ఫిక్సిడ్ డిపాజిట్లపై న్యూకార్డ్ ఆఫర్ చేయబడుతోంద న్నారు. టాటా న్యూ హెచ్ డీ ఎఫ్ సి బ్యాంక్ క్రెడిట్ కార్డు 20 లక్షల కార్డుల మైలురాయిని దాటడం టాటా న్యూపై వినియోగదా రులకున్న విశ్వాసానికి నిదర్శనమన్నారు. మేము న్యూకార్డ్ అనుభవాన్ని నిరంతరం మెరుగుపరచడానికి కృషి చేస్తూనే ఉంటాము" అని టాటా డిజిటల్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ తెలిపారు.

జీవన్ జ్యోతి బీమా సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ఘంటసాల: మండల పరిధిలోని కొడాలి గ్రామానికి చెందిన మట్ట శివ నాగేశ్వరరావు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ రూ. 436 లు యూనియన్ బ్యాంకులో చెల్లిం చడం జరిగిందని యూనియన్ బ్యాంక్ మేనే జర్ రవివర్మ తెలిపారు. మేనేజర్ మాట్లాడుతూ మార్చి 12 న గుండెపోటుతో మట్ట శివ నాగేశ్వరరావు మరణించడం జరిగిందని కేవలం పది రోజుల్లోనే భీమా సొమ్ము రూ. 2 లక్షల చెక్కును అతని భార్యకు అందించటం జరిగిందన్నారు. భీమా సొమ్ము రావటానికి కృషిచేసిన బ్యాంకు సిబ్బంది, బ్యాంక్ కరస్పాండెంట్ బాలకృష్ణ కు శివ నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కనుల విందుగా అన్నమయ్య సంకీర్తనలు

విశాలాంధ్ర - ఘంటసాల: మండల పరిధిలోని శ్రీకాకుళం ఆంధ్ర మహావిష్ణు దేవాలయంలో అన్నమయ్య వర్ధంతి సందర్భంగా అన్నమయ్య సంకీర్తన నాదెండ్ల ఉమాదేవి బృందం చే శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో డి శ్రీరామ వరప్రసాద రావు మాట్లాడుతూ తాళ్లపాక అన్నమయ్య వర్ధంతి సందర్భంగా తాళ్లపాక స్వామీజీ దివ్య ఆశీస్సులతో ఈ సంకీర్తన నిర్వహించినట్లు తెలిపారు. ఈ కచేరి శ్రీ వెంకట అన్నమయ్య సేవా ట్రస్ట్ తెలంగాణ, డైరెక్టర్ మీనాక్షి శ్రీనివాస్ సారధ్యంలో ఉమాదేవి బృందం చే అన్నమయ్య సంకీర్తనలు నిర్వహించారు. కచేరి నాట్యము, అనూష నాయుడు బృందం చె నాట్యం నిర్వహించినట్లు తెలిపారు. మీనాక్షి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు కు ధన్యవాదాలు తెలిపారు. మాజీ ఎంపీటీసీ ఆత్కూరి సీతారామరాజు, అర్చకులు భాస్కరాచార్యులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : త్రైత సిద్ధాంత ఉగాది తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ నందు జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీ వేత్తలు గుమ్మా సాంబశివరావు, జీ.వి.పూర్ణ చందు, చలపాక ప్రకాశ్, మాజీ టీడీపీ ఫ్లోర్ లీడర్ ఎరుబోతు రమణారావు ముఖ్య అతిధులుగా పాల్గొని త్రైత సిద్ధాంత ఉగాది తెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రంథాలు ఎంతో గొప్పవి అనీ, దైవ జ్ఞానం ఉన్నవి అనీ, ఇవి చదవటం వలన మానవుడు కర్మ నుండి బయట పడవచ్చు అని పేర్కొన్నారు.ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్వామి రచించిన ఈ జ్ఞాన తెలుగు కాలసూచిక లో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థం అయ్యే విధానం గా రూపొందించడం జరిగిందన్నారు. ఈ కాలసూచికలో ఇంకా చాలా విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం,తెలుగు పండుగల విశిష్టత, మరియు తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచి స్వామివారు రచించడం జరిగిందన్నారు. తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథులతో ఆంగ్ల తేదీలను పొందుపరచి తయారు చేసిన ఇటువంటి గొప్ప కాలసూచికను అందించడం ప్రజలందరూ హర్షించదగ్గ విశేషం అని అన్నారు.ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సమితి-ఇందూ జ్ఞాన వేదిక విజయవాడ కమిటీ అధ్యక్షుడు,సభ్యులు జే.సురేష్, తిరుపతి, సత్యం,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టాలి

విశాలాంధ్ర-పెడన : పట్ట ణంలోని సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని అరి కట్టాలని బ్రహ్మపురానికి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి యర్రా. సుబ్రహ్మణ్యేశ్వం రావు మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారికి వినతి పత్రం అందించారు. హోటల్స్‌లో రెమ్మలకు బదులు ప్లాస్టిక్ సీట్స్ వాడు తున్నారని వేడి వేడి కూరలు ప్లాస్టిక్ కవర్లో వేసి అమ్ముతున్నారని దీనివల్ల ఆరోగ్యపరమైన పర్యావర ణ పరమైన సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు మహమ్మద్ ఖాజా, బైల పాటి జ్యోతి, 19 వ వార్డు కౌన్సిలర్ సిరివెళ్ల. జై యేసు, ఇంచార్జ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ హరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు ఉపాధ్యాయ నియామకానికై వినతి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మండలంలోని తెల్ల దేవరపల్లి తండా పాఠశాలలో అదనపు ఉపాధ్యా యుని నియమించాలని కోరుతూ పాఠశాల నిర్వహ ణాకమిటీ సభ్యులు విద్యాశాఖ అధికారులకు అర్జీ అందించారు. బడిలో 19మంది విద్యార్థులు ఉండ గా, ఒకే ఉపాధ్యాయునితో కొనసాగుతోందన్నారు. అదనంగా మరో ఉపాధ్యాయుని నియామకంతో విద్యాబోధన, విద్యార్థుల సంక్షేమం సంతృప్తికరంగా ఉంటాయని పేర్కొంటూ వినతిపత్రాన్ని ఎంపీడీవో చిన్నరాట్నాలుకు అందించారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు

విశాలాంధ్ర- విస్సన్నపేట టౌన్: కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని ఏడు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశానికి బాల, బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కొండపర్వలోని గిరిజన సంక్షేమశాఖ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.వాణి తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు ఏప్రియల్ 9వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ఆమె వివరించారు. నాల్గవ తరగతి పూర్తి చేసిన గిరిజన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని, ఏప్రియల్ 10వ తేదీన ప్రవేశపరీక్ష హాల్‌టిక్కెట్ ఆన్‌లైన్‌లోనే పొందవచ్చని సూచించారు. కొండపర్వలోని పాఠశాలలో విద్యార్థులకు ఏప్రియల్ 20వ తేదీన ప్రవేశపరీక్ష జరుగుతుందన్నారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఉన్న మిగులు సీట్లకు కూడా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఇతర వివరాలకు కొండపర్వలోని తమ పాఠశాలలో సంప్రదించవచ్చున్నారు.

మొవ్వ ఏఎంసీ కమిటీ చైర్మన్‌గా 'దోనేపూడి'

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికూచిపూడికి చెందిన బిజెపి నాయకులు దోనేపూడి శివరామయ్య ను అనూహ్యంగా వరించింది. ఏఎంసికమిటీ చైర్మన్ పదవులను కూటమి ప్రభుత్వం ప్రకటించిన 47 ఏఎంసీ చైర్మన్ నామినేటెడ్ పోస్టులలో రెండు బీజేపీకి కేటా యించగాఅందులోఒకటి కూచిపూడికి దక్కింది. దీనితో తెలుగుదేశంలో ఏఎంసీ కోసం పోటీపడిన ఆశావహులకు తీవ్ర నిరాశ మిగలటంతో పాటు ఆ పార్టీ నేతలు ఆగ్రహా వేశాలు వ్యక్తం చేస్తూ వాట్సాప్‌లో పెట్టిన పోస్టు హల్చల్ చేశాయి. బిజెపి పార్టీ సీనియర్ నాయ కులు, వివాదరహితుడైన దోనేపూడి శివ రామయ్య ప్రస్తుతం జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. పామర్రు నియోజకవర్గం లోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో మొవ్వ, పమిడ ముక్కల తోట్లవల్లూరు మండలాలు ఉన్నాయి.బిజెపి పార్టీకి కేటాయించిన ఈ నామినేటెడ్ పోస్ట్‌తో ఆ పార్టీ నాయకులలో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై దిగ్ర్భాంతి

విశాలాంధ్ర- మచిలీపట్నం : పగడాల ప్రవీణ్ మృతి పట్ల పలు అనుమానాల ఉన్నాయని మచిలీపట్నం క్రైస్తవ సంఘ నాయకులు అన్నారు. శనివారం జిల్లా కోర్ట్ సెంటర్లోని తెలుగు చర్చిలో క్రైస్తవ సంఘ నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ ప్రవీణ్ పగడాల మృతితో క్రైస్తవ సమాజం ఒక్క సారిగా దిగ్ర్భాంతికి గురైందని, కుటుంబ సభ్యులకు మేమందరం ప్రగాఢ సాను భూతి తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా క్రైస్త వుల శాంతి యుతంగా ర్యాలీ చేపట్టాలని నిర్ణ యించిందని వారు తెలిపారు. ఈ ర్యాలీ మచిలీ పట్నం జిల్లా కోర్ట్ సెంటర్ సెయింట్ యాండ్రూస్ నుంచి కోనేరు సెంటర్ వరకు 3గంటలకి నిర్వహి ంచాలని పలు సంఘాల పెద్దలు నిర్ణయించినట్లు వారు అన్నారు. ప్రవీణ్ మృతి పట్ల అనేక అనుమానాలు నివృత్తి ఉన్నాయని ఈ విషయమై కూటమి ప్రభుత్వం నిజ, నిజాలు తెలియ చెప్పాలని దోషులను కఠినంగా శిక్షించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దైవజనుల సింపతి, లాంబట్ జాస్పర్ , జి ఎబెల్, కిరణ్ పాల్ రాజా పలు సంఘ సేవకులు పాల్గొన్నారు.

పాడిరైతులకు బాసటగా కృష్ణామిల్క్

విశాలాంధ్ర-బంటుమిల్లి : పాడిరైతులను అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రోత్సహిస్తూ బాసటగా నిలుస్తున్నా కృష్ణామిల్క్ యూని యన్‌కు ధన్యవాదాలు తెలు పుతు కృష్ణామిల్క్ యూనియన్ బోనస్ నగదును పెంచడంపై పలు గ్రామాల పాల ఉత్పత్తిదారుల సంఘాధ్య క్షులు హర్షం వ్యక్తం చేశారు. అర్తమూరు లోని పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘ భవనం నందు కృష్ణామిల్క్ యూనియన్ ట్రస్ట్ బోర్డు సభ్యులు కాగిత జయ రామ్ అధ్యక్షతన శనివారం సమావేశాన్ని నిర్వహిం చారు. మల్లేశ్వరం, సాతులూరు, కంచడం, బర్రి పాడు, మణి మేశ్వరం, కొర్లపాడు, సంఘాల అధ్యక్షులు పేపే టి వీరమ్మ, గంగుల మహా లక్ష్మయ్య, యార్లగడ్డ వెంకటమోహన్, జోగి జయ జగన్నాథరావు, తంగెళ్ళమూడి వీర వెంక టేశ్వర రావు, బోయిన వెంకట నాంచారయ్య మాట్లాడుతూ రైతు పక్షపాతిగా పేరుగాంచిన కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులకు బాసటగా నిలిచేందుకు 2024-25 సంవ త్సరమునకు గాను 3 వ (మూడవ) విడత బోనస్‌గా డిసెంబర్ 2024-మార్చి' 2025 మాసములు ఏప్రిల్‌లో 18 కోట్లు ఇచ్చుటకు పాలక వర్గం నిర్ణయం తీసుకొని ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేశారు.

టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-ఎ కొండూరు : మండలంలోని ఎ కొండూరు గ్రామంలో 43వ టిడిపి ఆవిర్భావ

దినోత్సవన్ని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు హాజరయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర మాదిగ వెల్ఫేర్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియా వనపర్ల, డేవిడ్ రాజు సాదం నరసింహ యాదవ్ ప్రభాకర్ రెడ్డి దాడి రామ కృష్ణ వివిధ గ్రామాలకు చెందిన టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లలో జరిగిన వేడుకల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. కేక్ కటింగ్‌లు నిర్వహించారు.

మంగళగిరిలో: తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలోని ఎంఎస్ఎస్ భవన్‌లో శనివారం

ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ పద్మశాలి వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీడీపీ గుంటూరు జిల్లా పార్లమెంట్ సమన్వయకర్త పోతినేని శ్రీనివాసరావు జెండా ఆవిష్కరణ చేసి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కేక్ కట్ చేశారు.

తాడేపల్లిలో: టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని

గుండిమెడ సెంటర్‌లో టీడీపీ తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి కొమ్మారెడ్డి కిరణ్ ఇతర టీడీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి మండల టీడీపీ ఉపాధ్యక్షులు గుండిమెడ రమేష్ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి నామతోటి రాంబాబు, అనుమోలు వీరాంజనేయ ప్రసాద్, పాటిబండ్ల నాగేశ్వరరావు, అనుమోలు సాంబశివరావు, పరచూరి ఆచార్యులు, క్రోసూరు నరసింహారావు, దొంతగాని భార్గవ్, మందపాటి బాబూరావు, దాసరి నరేష్, జెట్టి కోటేశ్వరరావు, నామతోటి సాంబశివరావు, బుల్లా సంతోష్, గుండిమెడ రాజు, దాసరి బుజ్జి, కోపల్లె కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వల్లభనేని ఆధ్వర్యంలో:
తాడేపల్లి పట్టణ టీడీపీ కార్యాలయంలో 43వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం టీడీపీ పట్టణ

అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దారా దాసు, దొంతిరెడ్డి సాంబిరెడ్డి, మేకా పుల్లారెడ్డి, జంజు మరియ దాసు, చల్లా శ్రీను, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

చిర్రావూరులో: టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని

చిర్రావూరులోని పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ స్థూపం ఎదుట గ్రామ పార్టీ అధ్యక్షులు కాసరగడ్డ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. నియోజకవర్గ అధికార ప్రతినిధి నల్లిబోయిన శ్రీనివాసరావు, నాయకులు మక్కపాటి ఏసు ప్రసాద్, అనిల్, పల్లంపాటి సాంబయ్య, బాలకృష్ణ, మానేపల్లి కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో:
తాడేపల్లి మండలంలో గ్రామ గ్రామాన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా

నిర్వహించారు. తాడేపల్లి టీడీపీ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి పార్టీ జెండా ఆవిష్కరించారు. కేక్ కట్ చేశారు. ఈ ఆవిర్భావ వేడుకలలో ఆయా గ్రామాల టీడీపీ నాయకులు జెండాలు ఎగరేసి, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, అన్ని గ్రామాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

పెదకాకానిలో: తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ

శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆదేశాల మేరకు పెదకాకాని మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ జెండా ఆవిష్కరణ, ఎన్టీఆర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేయటం, కేక్ కట్టింగ్ నిర్వహించారు. మండల తెలుగుదేశం కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన కార్యక్రమంలో మండలంలోని పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

తాడికొండలో: మండల పరిధిలోని పొన్నెకల్లు గ్రామంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా

జరిగింది. సత్రం సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోహార్ ఎన్టీఆర్, టీడీపీ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. పేద బడుగు, బలహీన వర్గాలకు ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. పండ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుంటుపల్లి మధుసూదన్‌రావు, నెల్లూరి కాంతారావు, దానినేని శ్రీనివాసరావు, గద్దం హరిబాబు, పాలేటి వెంకటరావు, తోకల వెంకటేశ్వర్లు, షేక్ మొహిద్దీన్, కన్నెబోయిన నాగభూషణం, దామినేని శేషగిరిరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దేవాలయంలో చండీ హోమం

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ మహంకాళీ అమ్మవారి దేవస్థానంలో శనివారం అమావాస్య సందర్భంగా చండీ హోమం వైభవంగా నిర్వహించారు. చండీ హోమము ప్రత్యక్షంగా శ్రీ కోనేరు కుటుంబరావు హిమ బిందు రూ 12,116/- చెల్లించి మరియు చండీ హోమము పరోక్షంగా శ్రీ వేగే జయకృష్ణ కుసుమ రూ3116/- చెల్లించి హోమ కార్యక్రమం నందు పాల్గొని యున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహాధికారి కె సునీల్ కుమార్, ట్రస్ట్ దేవా భక్తుని రంగ ప్రసాద్, తారకనాథ్, సుబ్రహ్మణ్యం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ వాడకం తప్పనిసరి : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: జిల్లాలో బైక్ రైడర్లు తప్పకుండా హెల్మెట్ వాడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆశించిన స్థాయిలో బైక్ రైడర్లు హెల్మెట్ వినియోగించకపోవడం ఆందోళనకరమన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాస రావులు జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. రహదారులపై ప్రమాదాలు, ప్రమాదాల కారణంగా మరణాలు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే గుర్తించిన 34 బ్లాక్ స్పాట్లలో వాహనదారులు రాత్రి వేళల్లో సైతం గమనించే విధంగా సైన్ బోర్డులు, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో 3256 సీసీ కెమెరాలతో నిర్వహిస్తున్న రహదారి సర్వేలెన్స్ వ్యవస్థను మరింత పటిష్ఠ పరచాలన్నారు. ప్రతి సీసీ కెమెరా నిరంతరం పని చేసే విధంగా వాటి నిర్వహణపై దృష్టి సారించాలన్నారు.
18 ఏళ్ల లోపు యువత వాహనాలు నడపడం, అధిక వేగం, మద్యం మత్తులో వాహనాలు నడపడం నిరసిస్తూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ, ఆర్డీవో మధులత, జిల్లా రవాణా అధికారి, డీఎంహెచ్ఓ బి.రవి మరియు ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఆహ్వాన నాటక పోటీలు .

విశాలాంధ్ర -యద్దనపూడి: రానున్న ఏప్రిల్ 4 ,5, 6 తేదీలలో మండల కేంద్రమైన యద్దనపూడి లోని పుచ్చలపల్లి సుందరయ్య కళా ప్రాంగణంలో 22వ జాతీయస్థాయి ఆహ్వాన నాటికల పోటీలు జరుగనున్నట్లు యద్దనపూడి కు చెందిన పుచ్చలపల్లి సుందరయ్య కళా నిలయ కమిటీ తెలిపింది .కార్యక్రమాలకు సభాధ్యక్షులుగా కార్యవర్గ కమిటీ అధ్యక్షులు ముత్తవరపు సురేష్ బాబు వ్యవహరించనున్నారు. నాలుగో తేదీన సాయంత్రం చిగురు మేఘం ,కిడ్నాప్, విడాకులు కావాలి. ,ఐదున జనరల్ బోగీలు, నా శత్రువు, బుుతువు లేని కాలం, ఆరున నాన్న నేనొచ్చేస్తా ,బ్రహ్మ స్వరూపం ,బావ ఎప్పుడు వచ్చితీవు నాటికలను ప్రదర్శించనున్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా 28 ,26 ,24, వేల రూపాయలను జ్ఞాపికలతో ఇవ్వనున్నట్లు వివరించారు. రోజువారి సభికులకు అల్పాహారం అందించనున్నారు. ప్రేక్షకులకు కూపన్ల ద్వారా లాటరీ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఉగాదికి ముస్తాబైన దేవాలయాలు

విశాలాంధ్ర-పెదకూరపాడు: నేడే నియోజకవర్గంలో అమరావతి పెద్దకూరపాడు అచ్చంపేట బెల్లంకొండ క్రోసూరు మండలాలలో ఉగాది వేడుకలకు దేవాలయాలు ముస్తాబయ్యాయి. మండల పరిధిలోని 75త్యాళ్లూరులో వేంచేసియున్న శ్రీ కోదండ రామాలయం లో ఆదివారం శ్రీవిశ్వావసు నామసంవత్సర ఉగాది వేడుకలు జరుగుతాయని ఆలయ ప్రధానార్చకులు శ్రీమాన్ పరుచూరి శ్రీనివాసాచార్యులు,, ఈ ఓ సత్యనారాయణరెడ్డి తెలిపారు. సంప్రదాయ తెలుగు సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో సాయంత్రం 4 గంటలనుండి పంచాంగశ్రవణం ఉంటుందని వారు తెలిపారు.

ఉపవాస దీక్షలు చేస్తున్న క్రైస్తవ సోదరులకు అన్నదానం

విశాలాంధ్ర- రొంపిచర్ల: మండలంలో నల్లగార్లపాడు గ్రామంలో గల అంబేద్కర్ నగర్ లో ఉన్న పరిశుద్ధ పౌలు లూథరన్ చర్చిలో శుక్రవారం రాత్రి ఈస్టర్ పర్వదినమును పురస్కరించుకుని ఉపవాస దీక్షలు చేస్తున్న క్రైస్తవులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. నరసరావుపేట ఎంఎం కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు, డైరెక్టర్ దరువూరి శ్రావ్య పృథ్వీరాజ్ లు ఉపవాస దీక్షలు చేస్తున్న క్రైస్తవ సోదరులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈస్టర్ పర్వదినం సందర్భంగా 45రోజుల పాటు క్రైస్తవ సోదరులు ఉపవాసదీక్షలు చేయడం అభినందనీయమని అన్నారు. వారికి అన్నదానం చేయడం తమకెంతో సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం చర్చి ఆవరణలో ఉపవాస దీక్షలు చేస్తున్న క్రైస్తవులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ యు.ప్రేమరాజు, డిబిహెచ్ పియస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోదా రమేష్ కుమార్, సంఘపెద్దలు, సంఘస్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మంగళగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా లంకా శివరాం ప్రసాద్

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి బార్ అసోసియేషన్‌కు శనివారం జరిగిన ఎన్నికల్లో సీనియర్ న్యాయవాది లంకా శివరాం ప్రసాద్ ఘనవిజయం సాధించారు. హోరాహోరీగా జరిగిన ఈ ఎన్నికలో లంకా శివరాం ప్రసాద్ తన సమీప ప్రత్యర్థి దొడ్డక బ్రహ్మానందరావు మీద ఆరు ఓట్ల తేడాతో గెలుపొందడం జరిగింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఎన్నికలో మొత్తం 155 ఓట్లకు గాను 146 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు భాష్యం రంగనాథ్, టి.రోశయ్య, ఆరేగకూటి రామమోహన్ రెడ్డి తెలిపారు. పోలైన ఓట్లలో లంకా శివరాం ప్రసాద్‌కి 74 ఓట్లు రాగా, బ్రహ్మానందరావుకు 68 ఓట్లు మరో అభ్యర్థి కొననం శ్రీనివాసరావుకు 3 ఓట్లు రాగా ఒక ఓటు చెల్లని ఓటుగా నిలిచింది. అధ్యక్షులతో పాటు ఉపాధ్యక్షులుగా నవజీవన్, నాయుడమ్మపై విజయం సాధించగా జనరల్ సెక్రెటరీగా కురగంటి రమేష్ కుదారి శేఖర్‌పై విజయం సాధించారు. అలాగే జాయింట్ సెక్రెటరీగా పాటిబండ్ల సురేష్‌పై ఎస్.మురళీకృష్ణ, లేడీ సెక్రెటరీగా ఎన్.రజినీపై ఇందిరా ప్రియదర్శిని విజయం సాధించారు. కాగా స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీగా వింజమూరి భారతి దేవి, ట్రెజరర్‌గా టి.నర్సింహారావు, లైబ్రరీ సెక్రెటరీలుగా ఈమని అశోక్ రెడ్డి, జి.రామారావులు 19 మంది ఈసీ మెంబర్స్ ఏకగ్రీవం అయినట్లు తెలిపారు.

కేఎల్‌యూలో ఘనంగా ముగిసిన ఈత పోటీలు

విశాలాంధ్ర-తాడేపల్లి : కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో జాతీ య స్థాయి ఈత పోటీలు శనివారం నాడు ఘనంగా ముగిసాయి. అంతర్జాతీయ ఈత కారిణి గోలి శ్యామల ముఖ్య అతిథిగా, గౌరవ అతిథి మాదల భరత్‌కుమార్‌లు హాజరై ఈత పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లక్ష్యం వైపు గురిపెట్టకుని సాధించాలని ఈత గాళ్లకు సూచించారు. ఈత వలన ఎన్నో రకాల ఆరోగ్య ప్రయో జనాలు ఉన్నాయని, కెఎల్ వర్సిటీ విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌ఛార్జ్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ దేశవ్యా ప్తంగా ఉన్న వివిధ రకాల ఇంజనీరింగ్ కళాశాలలు, ఆయా విశ్వ విద్యాలయాల నుండి ఈతగాళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.